



లాంలో కలెక్టర్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, రీసెర్చ్ డైరెక్టర్ డా.పి.వి.వి.సత్యనారాయణ

రేపు లాంలో ఎన్జీ రంగా జయంతి

- ఉత్సవాలకు హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు సిటీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్జీ రంగా ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు సమీపంలోని లాం ఫాంలోని ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పద్మవిభూషణ్ ఎన్జీ రంగా 125వ జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. ఈ క్రమంలో వర్సిటీ ప్రాంగణంలో ఏర్పాట్లను కలెక్టర్ అన్సారియా, ఎస్పీ వకుల్‌జిందాల్ పరిశీలించారు. కృష్ణ ఆడి టోరి యంలో సీఎం ప్రసంగించే వేదిక, సామర్థ్యం తదితర అంశాలను వర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ డా.పి.వి.వి.సత్యనారాయణ కలెక్టర్‌కు వివరించారు.

9న శంకర్ నేత్రాలయానికి..

పెదకాకాని మండలంలోని కాకానినగర్‌లోని శంకర నేత్రాలయ ఆస్పత్రిని 9వ తేదీన ముఖ్యమంత్రి సందర్శించనున్నారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాట్లను కూడా వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డీపీవో బి.వి.నాగసాయి కుమార్, అసోసియేట్ డీన్ డా.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు ఇక్కడే

- జిన్నింగ్ మిల్లులను ప్రకటించిన సీసీఐ
- పల్నాడులో 11, గుంటూరు జిల్లాలో 12 ఎంపిక

నరసరావుపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పత్తి కొనుగోళ్లకు సంబంధించి గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లుల జాబితాను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మార్కెటింగ్ శాఖలు విడుదల చేశాయి. గుంటూరు జిల్లాలోని నాలుగు ఏఎంసీల పరిధిలో 12, పల్నాడు జిల్లాలో 11 మిల్లులను నోటిఫై చేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. రైతులు తొలుత తమకు సమీపంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి అక్కడ సీఎం యాప్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలని, ఆ తర్వాత కపాస్ కిసాన్ యాప్‌లో పత్తి విక్రయానికి సంబంధించి షెడ్యూల్ చేసుకుని నిర్ణీత తేదీన ఆయా జిన్నింగ్‌మిల్లులకు తీసుకురావాలని సూచించాయి. రాష్ట్రంలో మొత్తం 30 జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేస్తే గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనే 22 సెంటర్లు ఏర్పాటు చేయడం విశేషం.

గుంటూరు: గుంటూరులో కోటేశ్వర కాటన్ ట్రేడింగ్ కంపెనీ, శ్రీవెంకటేశ్వర ఇండస్ట్రీస్, ప్రత్తిపాడులో సాంబశివకాటన్ జిన్నింగ్ మిల్లు, శివసాయి టీఎంసీ సిండికేట్, శ్రీలక్ష్మీ కాటన్ కార్పొరేషన్, శ్రీసాహజన్నాడ కాటన్స్, ఫిరంగిపురంలో లక్ష్మీనారాయణ ఎంటర్‌ప్రైజెస్, శ్రీవిజయ వెంకటేశ్వరమిల్స్, తాడికొండలో శ్రీభ్రమరాంబ టీఎంసీటెక్స్, శ్రీమహాలక్ష్మీ కాటన్ జిన్నింగ్ మిల్లు, విజయలక్ష్మీ స్పిన్నర్స్ కొల్లిపర సుబ్బారావు కాటన్ ఇండస్ట్రీస్‌ని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేశారు.

పల్నాడు: పిడుగురాళ్లలోని జానపాడులో అమరలింగేశ్వర ఎంటర్‌ప్రైజెస్, నడికుడి ఏఎంసీలోని బ్రాహ్మణపల్లిలో లక్ష్మీగణపతి కాటన్‌మిల్లు, గురజాలలో ఉమామహేశ్వర కాటన్, యడ్లపాడు మండలం తిమ్మాపురంలో లక్ష్మీ గణపతి జిన్నర్స్, శ్రీనాగలక్ష్మీ ట్రేడర్స్, తిరుమల కాటన్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్, దుర్గి మండలం అడిగొప్పులలో శ్రీలక్ష్మీనరసింహా జిన్నింగ్ మిల్స్, నాదెండ్ల మండలం గణపవరంలో శ్రీవెంకటకృష్ణ ఎంటర్‌ప్రైజెస్, విజయదుర్గా కాటన్ మిల్లు, సత్తెనపల్లిలోని శ్రీవెంకటరమణ కాటన్ ట్రేడర్స్, లక్ష్మీ కాటన్ ట్రేడింగ్ కంపెనీలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సీసీఐ, మార్కెటింగ్ వర్గాలు తెలిపాయి.

రెండు కార్లు ఢీ.. ఇద్దరు మృతి

మరో ముగ్గురికి గాయాలు

చిలకలూరిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట - చీరాల హైవేపై చిలకలూరిపేట మండలం పసుమర్రు వద్ద బుధవారం రెండు కార్లు ఢీకుని ఇద్దరు మృతి చెందగా ఒకరు తీవ్రంగా గాయపడినట్లు చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. వింజనంపాడులో అంత్యక్రియల కార్యక్రమానికి హాజరై వస్తున్న ఓ కారు, చీరాల నుంచి వచ్చిన కారును ఢీకొట్టింది. దీంతో వింజనంపాడు నుంచి వస్తున్న కారులోని ఐదుగురిలో ఇద్దరు మహిళలు మృతి చెందగా మిగిలిన వారు గాయపడ్డారు. మృతి చెందిన వారిని బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంబోట్లవారిపాలెం గ్రామానికి చెందిన చెరుకూరి విజయలక్ష్మి(56), పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం ఈపూరివారిపాలేనికి చెందిన కనపర్తి వరలక్ష్మి(70)గా గుర్తించారు. కాగా అదే కారులో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ సాదినేని సుధీర్‌బాబు వింజనంపాడువాసిగా గుర్తించారు. ఉప్పుగొండూరుకు చెందిన నూతలపాటి సుబ్బారావు, కోనంకికి చెందిన వజ్జా సాహిత్య స్వల్పంగా గాయపడ్డారు. గాయపడిన వారు చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో రెండు కార్లు దెబ్బతిన్నాయి.

ఆంధ్రజ్యోతి అందిస్తుంది
అద్భుతమైన ఉద్యోగ అవకాశం



మంచి వాక్చాతుర్యము, కృషి, పట్టుదల,ఆసక్తి, ఉత్సాహము, ఓర్పు నేర్పులతో ఎదుటి వారిని మెప్పించి ఒప్పించి
అడ్వర్‌టైజ్‌మెంట్స్ సేకరించే సమర్థులకు అవకాశం

రిప్రజంటేటివ్స్ * Males Only
విద్యార్హత : Inter / Degree
వయస్సు : 22 సం॥ నుండి 35 సం॥ల మధ్య
అనుభవం : తెలుగులో చక్కగా మాట్లాడటం, చదవటంతో పాటు ఇంగ్లీషు భాష పై అవగాహన ఉంటే చాలు.

పనిచేయవలసిన కేంద్రాలు : గుంటూరు సిటీ, బాపట్ల, రేపల్లె


ఆసక్తి కలవారు పూర్తి వివరములతో కూడిన బయోడేటాను bm.gnt@andhrajyothy.com కు మెయిల్ పంపవచ్చును.
(నేరుగా సంప్రదించదలచిన వారు 7-11-2025 న ఈ దిగువ అడ్రస్‌లో 11 AM to 1 PM లోపు సంప్రదించవచ్చు.)

ఆంధ్రజ్యోతి . 4/1 బ్రాడీపేట, 3వ అంతస్తు, రఘుమాన్షన్స్, గుంటూరు.

సర్వపాప హరణం జ్వాలా తోరణం

వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు

శివ నామస్మరణతో మారుమోగిన ఆలయాలు



ప్రత్యేక అలంకరణలో త్రికోటేశ్వరుడు, అమరేశ్వరుడు





ఓం నమఃశివాయ



కోటప్పకొండ దేవస్థానంలో జ్వాలా తోరణం

కోటప్పకొండ(నరసరావుపేట)/పెదకాకాని/అమరావతి/నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తిక మాసం పౌర్ణమికి ఆలయాలు బుధవారం భక్తులతో పోటెత్తా యి. శివ నామస్మరణతో మారుమోగాయి. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, దీపా రాధనలతో ఆధ్యాత్మికం వెల్లివిరిసింది. దేవ స్థానాలు దీపతోరణాలతో వెలుగులు విరజి మ్మాయి. నిండు పౌర్ణమి కాంతులు భువి నుంచి ఆకాశంలో పరిచినట్లు.. మహిళలు భక్తిశ్రద్ధలతో దీపాలను ఆలయాల ప్రాం గణాల్లో వెలిగించి.. ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. విశేష అభిషేకాలు నిర్వహించి కోటయ్య స్వామికి ప్రత్యేక అలంకారం చేశారు. రాత్రి నేత్రపర్వంగా జ్వాలా తోరణం జరిగింది. స్వామికి అఖండ పూజ చేశారు. గిరి ప్రదక్షిణ కోలాహలంగా సాగింది.ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపారాధనలు చేశారు.

శివనామస్మరణతో మారుమోగిన పెదకాకాని

శివ నామస్మరణతో పెదకాకాని పుర వీధులు మారుమోగాయి. మల్లేశ్వర స్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఆలయంలో భక్తులు 365 ఒత్తులను వెలిగించి ప్రత్యేక దీపారాధన నిర్వహించారు.

పులకించిన అమరేశ్వరాలయం

అమరావతిలోని బాలచా ముండికా సమేత అమరేశ్వరాలయానికి వేలాది మంది భక్తులు కార్తిక పౌర్ణమి పూజలకు తరలి వచ్చారు. ఉదయం కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి, నదీ తీరం, ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపాలను వెలిగించారు. తొలి అభి షేక కార్యక్రమంలో దేవస్థాన వంశపారం పర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్ దంపతులు పూజలు నిర్వహించారు.



పెదకాకాని : భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం



అమరావతి: క్యూలైన్‌లో భక్తులు

అమరావతి : నదిలో దీపాలు వదులుతున్న దంపతులు

అమరావతి : కృష్ణమ్మకు నక్షత్ర హారతి ఇస్తున్న అర్చకులు



హంస వాహనంపై అమరేశ్వరస్వామి తెప్పోత్సవము

ప్రకృతి సాగు లక్ష్యం.. 82 వేల ఎకరాలు

- గ్రామానికి 50 మంది ముందుకు రావాలి
- అవగాహనా సదస్సులో కలెక్టర్ కృతికాశుక్లా

రాజుపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ సంవత్సరం ప్రకృతి సాగు లక్ష్యం 82 వేల ఎకరాలని కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమం కింద రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో రాజుపాలెంలో ఐసీఆర్పీలకు ఐదు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడుతూ ఖరీఫ్‌లో ప్రస్తుతం 60 వేల ఎకరాల్లో పీఎండీఎస్ విధానం అమలవుతోందన్నారు. ప్రతి మండలంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని



రాజుపాలెంలో కూలీలతో కలిసి కలుపు తీస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా

చెప్పారు. ప్రతీ గ్రామంలో కనీసం 50 మంది రైతులను ప్రకృతి వ్యవసాయానికి ముందుకు రావాలన్నారు. ఒక్కో రైతు కనీసం ఒక ఎకరంలో ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన పంటతో నాణ్యమైన ఆహారం అందుతుందని, దానిని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. కూలీల కొరత ను అధిగమించడానికి డ్రోన్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత కలెక్టర్ నాగేశ్వరరావు, జ్యోతి సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు.

ఎనిమిది మండలాల్లో ఆయిల్‌ఫామ్ సాగు

జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుకు మొదటి విడతలో ఎనిమిది మండలాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మండలంలోని గణపవరంలో ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేషన్, సాగుపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొప్పలపూడి నాగేశ్వరరావు పొలంలో ఆయిల్‌ఫామ్ మొక్కను కలెక్టర్‌నాటి సదస్సులో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌రావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి, వ్యవసాయ అధికారి జగ్గారావు, ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీ, ఉద్యానఅధికారులు వెంకట్రావు, నవీన్, మైక్రోఇరిగేషన్ అధికారి షేక్ నబీరసూల్, తహసీల్దార్ సరోజ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో నరసింహారావు వాల్యూ ఆయిల్స్ ఏరియా మేనేజర్ రమేష్ టీడీపీ నాయకులు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ మర్రి వెంకట్రామిరెడ్డి ఉన్నారు.



పలు కారణాలు..పాతికేళ్ల కుర్రాళ్లు ముగ్గురు మృతి

నాదెండ్ల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ నెల ఒకటిన గడ్డి మందు తాగిన కొండెబోయిన్ అశోక్(26) అనే యువకుడు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. అశోక్ భార్య భవానీ దివ్యాంగురాలు. కొద్ది రోజుల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లింది. భార్యను పంపాలని అత్త వెంకాయమ్మ, బావమరిది కొండయ్యను అశోక్ కోరాడు. వారి మధ్య ఫోన్‌లో వాగ్వివాదం కూడా చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో పొలానికి పురుగు మందు కొట్టడానికి వెళ్లిన అశోక్.. అక్కడే గడ్డి మందు తాగి.. రైతుకు ఫోన్ చేశాడు. దీంతో ఆ రైతు అతనిని గుంటూరులోని ఓ హాస్పిటల్‌కు తరలించాడు. నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో..

మాచవరం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని వేమవరం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ తిరుపతిరావు వివరాల మేరకు.. వేమవరం గ్రామానికి చెందిన పూచిక సాగర్(25) రోజులాగానే చేపల వేటకు వెళ్లాడు. పులిచింతల బ్యాక్ వాటర్ నిల్వ ఉన్న ప్రాంతంలో చేపలు పడుతుండగా.. కిందకు వాలి ఉన్న కరెంట్ తీగలకు సాగర్ చేతిలో ఉన్న కర్ర పైకెత్తటంతో తగిలింది. దీంతో షాక్‌కు గురై సాగర్ అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్ఐ తెలిపారు. మృతుడి తండ్రి ఏసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి..



వెంకటసాయి (ఫైల్‌ఫొటో)

వినుకొండటౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో వ్యక్తి మృతిచెందిన ఘటన ఏనుగుపాలెం రోడ్డులోని పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల మేరకు.. వినుకొండలోని ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న గట్టుపల్లి వెంకటసాయి (23) .. పని ముగించుకొని స్వగ్రామం నూజెండ్ల మండలం జంగాలపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. వాహనం అదుపుతప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సుప్రియ ఆరు నెలల గర్భిణి. వెంకటసాయి మృతి సమాచారంతో భార్య సుప్రియ, తల్లి శేషారత్నం రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంట నష్టం.. కౌలురైతు ఆత్మహత్య

అమరావతి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): వర్షాలకు పంట దెబ్బతిని, అప్పులు తీర్చే మార్గంలో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని అత్తలూరులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బలుసుపాటి కోటయ్య(45) ఎనిమిది ఎకరాలు కౌలు తీసుకుని.. సాగుచేసిన పత్తిపంట ఇటీవల వచ్చిన వర్షాలు, తుపాన్ కారణంగా దెబ్బతింది. దీంతో అప్పు తీర్చే మార్గం లేక మనోవ్యధతో మంగళవారం అతను పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన భార్య, కుటుంబ సభ్యులు అతనిని అమరావతిలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో చేర్పించగా.. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



ఉద్యోగావకాశాలు

⇒ గుంటూరు సిటీలోని ప్రముఖ బార్ నందు పనిచేయుటకు వెయిటర్లు కావలెను. రూం + భోజన వసతి కలదు. సంప్ర. ఫోన్ నెంబర్ :8143198968

AJG-267403

⇒ గుంటూరులోని కోటక్ మహీంద్రా బ్యాంక్ అనుబంధ సంస్థలో 10th, 50 సం॥పై వయస్సు & డిగ్రీ పూర్తి చేసిన గర్ల్స్ 23 or 28 వయస్సు గల టెలికాలర్స్ కావలెను. సంప్ర॥ 9989909698.

AJG-249299

⇒ TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర॥ 94908 66938.

AJG-239728

స్థలం అమ్మకము

⇒ ఇండ్ల స్థలాలు అమ్మకం Pasumarru లో బైపాస్ ప్రక్కన మూడు ప్రక్కల Govt రోడ్ల మధ్య 40 ప్లాట్లు వేశాం. సంప్ర॥ 9603054262.

AJG-249300

FLAT FOR SALE

⇒ గుంటూరు, గుజ్జనగుండ్ల పెద్ద పలకలూరు రోడ్డు కొంటు ఆఫీసు, Opp. రోడ్డులో సాయి కృష్ణనగర్, 3వలైన్‌లో శ్రీ సాయి కృష్ణ అపార్ట్‌లో 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ మొత్తం 5.2313Sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9849470552.

RK-620

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

⇒ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999

AJB-259766

మీ సర్టిఫికేట్స్ పోయినవా?

⇒ మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికెట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్, స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 98491 85616.

AJG-249237

ఇల్లు అమ్మకము

⇒ పొన్నూరు రోడ్ పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీ.ల దూరంలో తూర్పు ఫేస్ గల 272 చ॥గల 2 అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. అద్దె 45,000 వచ్చును. ఇంటి ముందు 100 అ॥ల రోడ్ ఉంది. సంప్ర॥ 63027 27534.

AJG-249442

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

వీరారాధన ఉత్సవాలకు శ్రీకారం

పోతురాజు శిలకు పడిగం కట్టిన పీఠాధిపతి చెన్నకేశవ అయ్యావారు



పోతురాజు శిలకు పడిగం కడుతున్న పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు

కారంపూడి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): పల్నాటి వీరారాధన ఉత్సవాలకు కార్తిక పౌర్ణమి బుధవారం రాత్రి శ్రీకారం చుట్టారు. పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు స్థానిక వీరుల దేవాలయంలో పోతురాజు శిలకు 101 పోగులతో పడిగం కట్టారు. వీరాచారవంతులు మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో పీఠాధిపతి చెన్నకేశవ అయ్యవారును ఊరేగింపుగా వీరుల దేవాలయానికి తీసుకొచ్చారు. బ్రహ్మనాయుడు ఆయుధమైన నృసింహకుంతానికి, కన్నమదాసు భైరవ ఖడ్గానికి, నాగమ్మ వీర ఖడ్గానికి, బాలచంద్రుడి త్రిశూలానికి పూజలు జరిపారు.

పల్నాటి యుద్ధంలో అమరులైన వీరుల కుటుంబాలకు తమ పూర్వీకుల ఆయుధాలతో ఉత్సవాలకు తరలిరావాలని రాత్రి లేఖలు పంపారు. పల్నాడు, గురజాల రాజ్యాలకు యుద్ధభూమైన కారంపూడికి తమ సైన్యాలతో తరలిరావాలని ఆనాటి పెద్దలు పంపిన పిలుపు మేరకు పీఠాధిపతి పూర్వీకుల ఆయుధాలతో తరలి రావాలని కన్నమదాసుతో సమాచారం అందిస్తారు.

'లూథరన్' పాఠశాల ఉపాధ్యాయులకు రిలీవింగ్ ఉత్తర్వులు

● తిరస్కరించిన హెచ్ఎం పద్మలత



ఉత్తర్వులు అందజేసేందుకు వచ్చిన డీవైఈవో, ఎంఈవో

యడ్లపాడు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): యడ్లపాడు లూథరన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి రిలీవింగ్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వెంటనే రికార్డులు అప్పగించి రిలీవ్ కావాలని అందులో పేర్కొన్నారు. బుధవారం డిప్యూటీ డీఈవో సుభాని ఎంఈవో నాగరత్నంతో కలసి పాఠశాలకు వచ్చి ఉన్నతాధికారులు జారీ చేసిన ఉపాధ్యాయులు, సిబ్బంది రిలీవింగ్ ఉత్తర్వులను హెచ్ఎం పద్మలతకు అందజేయబోయారు. అందుకు తిరస్కరించిన హెచ్ఎం పాఠశాల మూసివేతను నిలిపివేస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని, ఉత్తర్వులు వచ్చేందుకు సమయం పడుతుందని సమాధానం ఇచ్చారు. అప్పటి వరకు రిలీవింగ్ ఉత్తర్వులు తీసుకోబోమని తేల్చి చెప్పారు. దీనితో రిలీవింగ్ ఉత్తర్వులను ఎంఈవో నాగరత్నం పాఠశాల నోటీసు బోర్డులో అంటించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

విజ్ఞాన్స్ వర్సిటీ కొత్త చాన్సలర్‌గా డాక్టర్ పావులూరి



ఉత్తర్వులు చూపుతున్న డాక్టర్ పావులూరి, డాక్టర్ లావు రత్తయ్య

గుంటూరు(విద్య), నవంబరు 5(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ నూతన చాన్సలర్‌గా ప్రముఖ శాస్త్రవేత్త, అంతరిక్ష రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ పావులూరి సుబ్బారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. అదేవిధంగా ఏపీ స్పేస్ అకాడమీ అధ్యక్షుడిగా, ఉత్తరప్రదేశ్ ఎకనామిక్ కౌన్సిల్ సభ్యుడిగా పలు కీలక హోదాల్లో ఉన్నారు. డాక్టర్ సుబ్బారావు గోవాడ గ్రామానికి చెందిన.. సాంప్రదాయ రైతు కుటుంబానికి చెందినవారు. ఉన్నత విద్య అనంతరం ఇస్రోలో 15 ఏళ్ల శాస్త్రవేత్తగా సేవలందించారు.

మిషన్ ఉన్నతితో ఉద్యోగోన్నతుల్లో జాప్యానికి స్వస్తి

● డీఆర్ఎం సుధేష్ణ సేన్



ఉద్యోగోన్నతి పత్రాన్ని అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగి చిత్రంలో డీఆర్ఎం, సీనియర్ డీపీవో

గుంటూరు, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): రైల్వే ఉద్యోగుల ప్రమోషన్లలో జాప్యాన్ని నివారించేందుకు మిషన్ ఉన్నతిని అమలు చేస్తున్నట్లు గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ సుధేష్ణ సేన్ తెలిపారు. బుధవారం గుంటూరు డివిజన్‌లో విశ్రాంత ఉద్యోగుల స్థానంలో జూనియర్‌లకు ఈ మిషన్ కింద ఉద్యోగోన్నతులు కల్పించారు. విశ్రాంత ఉద్యోగి చేతుల మీదగానే ఉద్యోగికి ఆర్డర్ కాపీని అందజేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీపీవో షాబాజ్ హనూర్ పాల్గొన్నారు.

నూతన భవన సముదాయానికి రూ.5 లక్షల విరాళం



సమితి సభ్యులకు నగదు చెక్కు అందజేస్తున్న రాఘవరావు

గుంటూరు(తూర్పు), నవంబరు 5(ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులోని కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వసతి భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ.5 లక్షల విరాళాన్ని నగరానికి చెందిన స్ట్రక్చరల్ ఇంజనీరు కోటపాటి రాఘవరావు ప్రకటించారు. స్థానిక బృందావన్ గార్డెన్స్, బాలికల వసతి గృహంలో కమ్మ జనసేవ సమితి గౌరవ సలహాదారు వంకాలయపాటి బలరామ కృష్ణయ్యకు ఆ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు మల్లేల హరేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ.. దాతలు ఇచ్చిన విరాళాల్ని పారదర్శకంగా ఖర్చు పెడుతున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఐదు వందల మందికి వసతి కల్పించేందుకు భవనాన్ని సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం దాతను సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. నూతలపాటి వెంకటేశ్వరరావు, సమితి కోశాధికారి కావూరి రవీచంద్ర, సంయుక్త కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, సభ్యులు మర్రిపూడి సీతారామయ్య పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ విజేత గుంటూరు జట్టు



క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న మధుసూదనరాజు

తెనాలి అర్బన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక చెంచుపేట అమరావతి కాలనీలోని ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ ఫైనల్స్‌లో గుంటూరు జిల్లా విజేతగా నిలిచింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ పోటీలు జరిగాయి. చిత్తూరు జిల్లా జట్టు రన్నర్స్‌గా నిలవగా..కడప జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. విజేత జట్టు, ఇతర జట్లకు మహేంద్ర మోటార్స్ ఎండీ మధుసూదనరాజు బుధవారం జరిగిన కార్యక్రమంలో ట్రోఫీ, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, ఫెడరేషన్ కార్యదర్శి వినయ్, కిషోర్, పుట్టా జనార్దనరావు, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

కొలకలూరులో విషాదం..యువతి ఆత్మహత్య, యువకుడి గల్లంతు



షేక్ మస్తరున్నీసా (ఫైల్)



షేక్ కాజావలి (ఫైల్)

తెనాలి క్రైం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కొలకలూరులో వేర్వేరు ఘటనల్లో యువతి, యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో మస్తరున్నీసా (21) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ యువతి ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఇంటి వద్దనే ఉంటోంది. ఇదే గ్రామానికి చెందిన షేక్ శిలార్ కుమారుడు, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న షేక్ ఖాజావలి(20) సాయంత్రం నాలుగు గంటల సమయంలో గ్రామ సమీపంలోని కొమ్మమూరు కాల్వలోకి దూకాడు. గల్లంతయిన యువకుడి కోసం బంధువులు, గ్రామస్తులు కాల్వ వెంట గాలిస్తున్నారు. గ్రామంలో ఒకే రోజు యువతి ఆత్మహత్య చేసుకోవడం, యువకుడు కాల్వలో దూకి గల్లంతవ్వడంతో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న తెనాలి డీఎస్పీ, పట్టణ సీఐలు, ఎస్ఐలు ఘటనా స్థలానికి చేరుకుని కేసులను పరిశీలిస్తున్నారు.

వెంటాడిన మృత్యువు..వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



అంజనేయులు మృతదేహం



ప్లాట్‌ఫాంపై మృతదేహం



వృద్ధుడిని ఢీకొట్టిన కారు

బాపట్లరూరల్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బాపట్ల రూరల్ పోలీసులు వివరాల మేరకు.. బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టివారిపాలేనికి చెందిన ఇమ్మడిశెట్టి అంజనేయులు (52) ద్విచక్ర వాహనంపై చీరాల నుంచి బాపట్లకు వస్తుండగా.. మద్దిబోయినవారిపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై వెనుక నుంచి వేగంగా కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో అంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

కారు ఢీకొని వృద్ధుడు మృతి

తెనాలి క్రైం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కొలకలూరు బాపయ్య పేటకు చెందిన రాజవరపు సాంబయ్య (68) అనే వ్యక్తి కారు ఢీకొని.. బుధవారం మృతి చెందాడు. సాయంత్రం పొలం నుంచి ఇంటికి సైకిల్‌పై మెయిన్ రోడ్డు నుంచి వస్తుండగా.. వెనుక నుంచి వస్తున్న కారు టైరు పేలి అదుపు తప్పి ఢీకొట్టింది. దీంతో సాంబయ్య ఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని మృతదేహం

తెనాలి రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని బుధవారం జీఆర్పీ పోలీసులు గుర్తించారు. ఉదయం ఒకటో నంబరు ప్లాట్‌ఫాంపై మృతదేహం ఉందన్న సమాచారంతో పోలీసులు వెళ్లి పరిశీలించారు. సుమారు 40 ఏళ్లు ఉన్న వ్యక్తి.. ఆకుపచ్చ గళ్ల చొక్కా ధరించి, చాతిపై హార్ట్ గుర్తు, అక్కడే బి.ఆర్.అని ఇంగ్లీష్ అక్షరాలతో పచ్చబొట్టు కలిగి ఉన్నాడని తెలిపారు. మృతికి గల కారణాలు, వ్యక్తిగత ఆధారాలు లభించలేదని జీఆర్పీ ఎస్ఐ జి. వెంకటాద్రి తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు.

జగన్ శవరాజకీయాలకు కాలం చెల్లింది

● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, రెంటచింతల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్ శవరాజకీయాలకు కాలం చెల్లిందని, అక్రమ మద్యం కేసులో జోగి రమేష్‌ను అరెస్ట్ చేస్తే కులాలను రెచ్చగొడుతున్నారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పరదాల మాటున పరామర్శించడం, ఫ్యాంట్ పైకి లాక్కొని అన్నదాతల పట్ల మొసలి కన్నీరు కార్స్తే జనం నమ్మరని ఎద్దేవా చేశారు. కృష్ణా జిల్లాలో పంటల పరిశీలన పేరుతో జగన్ చేసిన హడావుడి, రోడ్లపై ప్రదర్శన చూస్తే ఎవరికైనా నవ్వు వస్తుందన్నారు. తుఫాన్ వల్ల పంటలు దెబ్బతిని ఉంటే పరిశీలించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే బాగుండేదన్నారు. అలా కాకుండా కార్యకర్తల కేరింతల నడుమ ప్రదర్శన చేసినట్లు జగన్ యాత్ర కొనసాగిందన్నారు.

13,460 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలు చేశాం

● మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ

బాపట్ల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రైతు సేవా కేంద్రాలలో నమోదైన రైతులలో 8,573 మంది రైతుల నుంచి రూ.99.69 కోట్ల విలువ కలిగిన 13,460 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలు చేసినట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ గడిచిన నాలుగు నెలలు 53 కొనుగోలు కేంద్రాలను గుర్తించి 11 సహకార సంఘాల ద్వారా పొగాకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో ఇప్పటి వరకు 161 రైతు సేవా కేంద్రాలలో 10,362 మంది రైతులు తమ పేర్లను పొగాకు అమ్ముకొనుటకు నమోదు చేసుకున్నారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన రూ.65 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా సర్వే చేయించి అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు అనుమతికి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.85 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	132, 141, 152
చికెన్ విత్ స్కిన్(కిలో)	252.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	262.00

48,543 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 50,635 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 48,543 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 11,450 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	15500
నెంబరు. 5	10000	14300
273	----	---
341	10000	16100
4884	---	----
సూపర్ 10	----	---
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15400
షార్క్-1	-----	----
బ్యాడిగి	10500	16000
దేవనూరు డీలక్స్	10000	15300

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	10000	13000
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	15200
నెంబరు. 5	10000	14200
273	---	----
341	10000	16300
4884	11000	13800
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15300
బ్యాడిగి	10000	16000
దేవనూరు డీలక్స్	10500	15500
తాలుకాయలు	5000	8000

బాపట్ల పురపాలక సంఘం

ఆర్.ఓ.సి.నెం. 790/2025/ఇ3 తేది. 05.11.2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనిని చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హత గల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య :- 1

అంచనా విలువ :- రూ॥ 50,80,410/-

1. టెండరు బిడ్‌లు ప్రారంభపు తేది. : 06.11.2025 ఉదయం 10.00 గం॥లకు
2. టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది. : 20.11.2025 సాయంత్రం 4.00 గం॥లకు
3. టెండరు బిడ్‌లు స్వీకరించు చివరి తేది. : 20.11.2025 సాయంత్రం 5.00 గం॥లకు

సం/- కమీషనరు,
బాపట్ల పురపాలక సంఘం

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
TMB Tamilnad Mercantile Bank Ltd
నరసరావుపేట శాఖ, డి.నెం.9-7-40, 9-7-40ఎ & 9-7-41
అరుండల్‌పేట, పల్నాడు జిల్లా, ఆం.ప్ర-522601
ఫోన్: 08647-220507, ఇమెయిల్ ఐడీ: narasaraopet@tmbank.in, CIN No. L65110TN1921PLC001908

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట శాఖకు రావలసిన బకాయి 31.10.2025 నాటికి **రూ.7,15,234.26/-** (రూపాయలు ఏడు లక్షల పదిహేను వేల రెండు వందల ముప్పై నాలుగు మరియు ఇరవై ఆరు పైసలు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ ఛార్జ్‌చేయబడినట్టి, **తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట శాఖ,** సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినట్టి దిగువ వివరించబడిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమి ఉంటే అదే" మరియు "ఏది అక్కడ ఉంటో అదే"** ప్రాతిపదికన **08.12.2025**న విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీత/ తనఖాదారు/ హామీదారులు: **1) మెసర్స్ కరీం ఖాజా గన్ని మర్చంట్స్, ప్రాతినిధ్యం వహించు దీని యజమాని షేక్ కరీం కరీముల్లా,** డి. నం. 6-29, చిన్న తురకపాలెం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా-522601. **2) శ్రీ షేక్ కరీం కరీముల్లా,** తండ్రి కరీం ఖాసిం, డి. నం. 6-29, చిన్న తురకపాలెం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా-522601 **3) శ్రీమతి షేక్ కరీం ఇమామ్ బీ, భర్త షేక్ కరీం కరీముల్లా,** డి. నం. 6-29, చిన్న తురకపాలెం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా-522601 లను మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

అస్తి నం.1 కొరకు **రిజర్వు ధర రూ.7,03,000/-** (రూపాయలు ఏడు లక్షల మూడు వేలు మాత్రమే)గా ఉంటుంది మరియు **బయానా రూ.70,300/-** (రూపాయలు డెబ్బై వేల మూడు వందలు మాత్రమే)గా ఉంటుంది.

అస్తి నం.2 కొరకు **రిజర్వు ధర రూ.3,63,000/-** (రూపాయలు మూడు లక్షల అరవై మూడు వేలు మాత్రమే)గా ఉంటుంది మరియు **బయానా రూ.36,300/-** (రూపాయలు ముప్పై ఆరు వేల మూడు వందలు మాత్రమే)గా ఉంటుంది.

వేలం ప్రదేశం: తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట శాఖ, డి.నం.9-7-40, 9-7-40ఎ, 9-7-41, అరుండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా-522601

వేలం అమ్మకం తేది మరియు సమయం: అస్తి నం. 1 కొరకు 08.12.2025న మ. 03.00 గం.ల నుండి సా. 04.00 గం. వరకు. అస్తి నం. 2 కొరకు 08.12.2025న సా. 04.00 గం.ల నుండి సా. 05.00 గం. వరకు.

విక్రయించబోయే స్థిరాస్తుల వివరణ:

అస్తి నం. 1, ఐటమ్ నం.1: షేక్ కరీం కరీముల్లా, తండ్రి కరీం ఖాసిం పేరున గల పల్నాడు జిల్లా (గతంలో గుంటూరు జిల్లా) నరసరావుపేట మండలం, H/o.ఎలమంద గ్రామం, చిన్న తురకపాలెం గ్రామం వద్ద గల డి. నం. 463-2, ఎలమంద గ్రామంలో ఖాళీ స్థలం యొక్క 69 చ.గ.లు లేదా 57.96 చ.మీల విస్తీర్ణ నివాసిత భూమి యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: షేక్ ఖాదర్ నాసర్‌వల్లికు చెందిన అస్తి, దక్షిణం: షేక్ కరీం ఖాజావలీకు చెందిన స్థలం, పశ్చిమం: పంచాయతీ రోడ్, ఉత్తరం: షేక్ మోతాదు మెహబూబీకు చెందిన అస్తి.

ఐటమ్ నం.2: షేక్ కరీం కరీముల్లా, తండ్రి కరీం ఖాసిం పేరున గల పల్నాడు జిల్లా (గతంలో గుంటూరు జిల్లా) నరసరావుపేట మండలం, H/o.ఎలమంద గ్రామం, చిన్న తురకపాలెం గ్రామం వద్ద గల డి. నం. 437, ఎలమంద గ్రామంలో ఖాళీ స్థలం యొక్క 24.75 చ.గ.లు లేదా 20.69 చ.మీల విస్తీర్ణ నివాసిత భూమి యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: షేక్ బహదూర్ అలీ సాహెబ్‌కు చెందిన ఇల్లు, దక్షిణం:నిదుముక్కల మస్తాన్ బీకి చెందిన ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్, ఉత్తరం: ఉమ్మడి నడక మార్గం.

ఐటమ్ నం. 1 మరియు ఐటమ్ నం. 2 కలుపుకుని అస్తి నం. 1గా పిలవబడుతుంది.

అస్తి నం. 2: షేక్ కరీం కరీముల్లా, తండ్రి కరీం ఖాసిం పేరున గల పల్నాడు జిల్లా (గతంలో గుంటూరు జిల్లా) నరసరావుపేట మండలం, H/o.ఎలమంద గ్రామం, చిన్న తురకపాలెం గ్రామం వద్ద గల డి. నం. 438, ఎలమంద గ్రామంలో ఖాళీ స్థలం యొక్క 48.4 చ.గ.లు లేదా 40.46 చ.మీల విస్తీర్ణ నివాసిత భూమి యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: రోడ్, దక్షిణం: విక్రయదారు (షేక్ కరీం కరీముల్లా)కు చెందిన అస్తి, పశ్చిమం: షేక్ మాదిరేరన్నుకు చెందిన స్థలం, ఉత్తరం: షేక్ కరీం మెహబూబ్ సుభానికు చెందిన స్థలం.

గమనిక: 1) అమ్మకం ప్రకటన వెబ్‌సైట్ (www.tmb.in)లో కూడా అప్‌లోడ్ చేయబడినది/ ప్రచురించబడినది. వేలం నియమ నిబంధనల కోసం దర్శించండి మా వెబ్‌సైట్ **www.tmb.in / Narasaraopet Branch**
2) SARFAESI చట్టం క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 8(6) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ ఇప్పటికే రుణగ్రహీతలకు మరియు హామీదారులకు ముందస్తు అమ్మకం ప్రకటన జారీ చేశారు, వారు పూర్తి రుణ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యారు.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (www.tmb.in)లో ఏర్పాటు చేయబడిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 04.11.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: నరసరావుపేట తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ నరసరావుపేట శాఖ

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పర్యాటక కేంద్రంగా తీర్చుదిద్దుతాం

● ఎమ్మెల్యే యరపతినేని

గురజాలటౌన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): దైద అమరలింగేశ్వరస్వామి దేవస్థానాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని దైద బిలం అమరలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే యరపతినేనికి ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పులిపాడు గ్రామంలోని సొసైటీ భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన పీహెచ్‌సీని ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద నూతన కోర్టు భవనాల నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాగార్జున సాగర్ కుడికాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, కూటమి నేతలు కటికం అంకారావు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, నేలవల్లి బొల్లయ్య, యాగంటి రామారావు, మద్దినేని లక్ష్మీనారాయణ, ఐనాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో కలెక్టర్ తనిఖీ

సత్తెనపల్లి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ కృతిక శుక్లా బుధవారం నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం తహసీల్దార్ కార్యాలయాన్ని, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాలను తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలందేలా ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలుచేసేలా అధికారులు కృషిచేయాలని సూచించారు. రాజుపాలెం మండలం గణపవరం, రాజుపాలెం, చౌటపాపాయపాలెం, బ్రాహ్మణపల్లి, అనుపాలెం గ్రామాల్లో పర్యటించారు.

మైనర్‌లకు ద్విచక్రవాహనాలు ఇస్తే నేరం

మైనర్‌లకు తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు ఇస్తే నేరమని రూరల్ సీఐ కిరణ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగితే దానికి బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. ద్విచక్రవాహనదారులకు తప్పనిసరిగా ధ్రువపత్రాలు ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. నిబంధనలు పా టించకుంటే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోడ్రైవర్లు కూడా ధ్రువపత్రాలు ఫోర్సులో ఉంచుకోవాలన్నారు.

కన్నుల పండువగా కల్యాణం

సత్తెనపల్లి రూరల్: మండలంలోని గుడిపూడిలో మాతృశ్రీ అచ్చమాంబతల్లి, పుల్లయ్యస్వామివార్ల కల్యాణం బుధవారం కన్నుల పండువగా జరిగింది. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు వేకువజామునుంచే ఆలయానికి వచ్చి దేవతామూర్తులను దర్శించుకొని దీపాలు వెలిగించారు. ఆలయ కమిటీ భక్తులకు ఏర్పాట్లను చేసింది. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మునిసిపల్ మాజీ చైర్మన్ ఎలినేడి రామస్వామి, దరువూరి నాగేశ్వరరావు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్యాణాన్ని తిలకించారు. టీడీపీ నాయకులు కొనకంచి పుల్లారావు, గద్దె అప్పారావు, లగడపాటి గజానన, బండారుపల్లి పుల్లారావు గద్దె ఆంజనేయులు, బండారుపల్లి పిచ్చయ్య, నందిగం శ్రీనివాసరావు, కామినేని పెదపుల్లారావు, లగడపాటి రామారావు, బండారుపల్లి సాంబశివరావు, అచ్యుతరామయ్య, కట్టా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నకరికల్లు: విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా గురువారం చేజర్లలో ఉదయం 8గంటల నుంచి మధ్యా హ్నం 2వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏఈఈ జీ సుచరిత తెలిపారు.

● ముప్పాళ్ళ: ముప్పాళ్ళ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి మాదల ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం మాదల, ఇరుకుపాలెం, రామకృష్ణాపురం గ్రామాలలో సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ సుచరిత బుధవారం తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2వరకు సరఫరా నిలిపివేస్తామన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

సత్తెనపల్లి రూరల్: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 6వ తేదీ ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

వరిలో సస్యరక్షణ చేపట్టాలి

ముప్పాళ్ళ: వరిలో ఎండుతెగులు నివారణకు 20కేజీల పొటాష్ వేయాలని ఏఓ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోళ్ళపాడు, కుందురువారిపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు వరిసాగులో సస్యరక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ శేషుబాబు ఉన్నారు.

ఆక్రమణలను తొలగించాలని కలెక్టర్‌కు వినతి

రాజుపాలెం: రాజుపాలెంలో ప్రధానరహదారి ఆక్రమణకు గురైంది. ఆర్చి వద్ద నుండి రైల్వేగేటు వరకు మధ్యలోని రహదారికి ఇరువైపుల ఉన్న కొద్దిపాటి స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకుని సొమ్ము చేసుకుంటున్నారని గ్రామానికి చెందిన సమాజ సేవకులు తోట వెంకట సుబ్బారావు, లేబాకుల బ్రహ్మయ్యలు కలెక్టర్ కృతిక శుక్లాకు వినతిపత్రం అందజేశారు. బుధవారం రాజుపాలెం వచ్చిన కలెక్టర్‌ను వారు కలిసి వివరించారు. విచారించి చర్య తీసుకుంటానని కలెక్టర్ చెప్పారు.

నేడు రూపెనగుంట్ల ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ

నకరికల్లు: రూపెనగుంట్ల ఫీల్డ్ అసిస్టెంట్ కోనంకి శివగోపీపై వచ్చిన ఫిర్యాదులపై ఈనెల 6వ తేదీ గ్రామ సచివాలయంలో విచారణ నిర్వహించనున్నట్టు సత్తెనపల్లి క్లస్టర్ ఏపీడీ వెంకట నారాయణ నోటీసు జారీచేశారు. ఉపాధి పథకంలో క్షేత్ర సహాయకుడిగా పనిచేస్తున్న శివగోపీ పలు అవకతవకలకు పాల్పడి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్టు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు అందాయి. అతని ఖాతాకు నగదు మళ్ళించినట్టు, ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో నిధులను దుర్వినియోగం చేసినట్టు ఫిర్యాదులు అందాయి.

జీవన ఎరువులు వాడాలి

నకరికల్లు: రైతులు జీవన ఎరువులను వాడి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చునని జిల్లా శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి ఎం అరుణ రైతులకు సూచించారు. బుధవారం త్రిపురాపురంలో రైతులకు భూమి ఆ రోగ్యం, భూసారంపై అవగాహన కల్పించారు. పంట అవశేషాల ను కాల్చకుండా కుళ్ళబెట్టుకోవాలని సూచించారు. సేంద్రియ ప ద్ధతిలో భూసారాన్ని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో కే దేవదాసు, సర్పంచ్ చిన్నెబోయిన శ్రీనివాసరావు, విస్తరణ అధికారి కరీమూన్, ఏపీఎస్‌కే ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుకు గండి.. కొట్టుకుపోయిన చేపలు

క్రోసూరు: మండలంలోని గరికపాడు చెరువుకు గండిపడి చేపపిల్లలు మొత్తం కొట్టుకుపోయాయని, దీంతో రూ.10లక్షల వరకు నష్టం వాటిల్లిందని గ్రామ సర్పంచ్ గుదె అంకమ్మ తెలిపారు.

టీడీపీ సీనియర్ నాయకుడి మృతికి ఎమ్మెల్యే సంతాపం

మండలంలోని నాగవరం ఎస్సీ కాలనీకి చెందిన వడ్లమూడి స్వామి(60) బుధవారం మరణించారు. ఆయన మృతికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సంతా పం వ్యక్తం చేశారు. ఫోన్ ద్వారా స్వామి కుటుంబసభ్యులను పరామర్శించారు. స్థానిక టీడీపీ నేతల ద్వారా మట్టి ఖర్చులకు ఆర్థికసాయాన్ని అందజేశారు. పలువురు టీడీపీ, జనసేన నాయకులు మృతదేహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ జనసేన అధ్యక్షులు యర్రంశెట్టి రామకృష్ణ, వల్లాల సుభాషిణి, షేక్ జాన్ పాల్గొన్నారు.

భారత సుశీలకు ఘన నివాళులు

పెదకూరపాడు: సత్తెనపల్లి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ముసునూరి రమేష్ మాతృమూర్తి భారత సుశీల(93) అనారోగ్యంతో మృతిచెందారు. గుంటూరులోని రమేష్ గృహంలో సీపీఐ నాయకులు సుశీల మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జంగాల అజయ్ కుమార్, ప్రసాదు, మాల్యాద్రి, శరత్ చంద్రజ్యోతిశ్రీ, బి.రామకృష్ణ, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి



అమరావతి: స్నానఘాట్‌లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



క్రోసూరు: శివాలయంలో దీపారాధనలు చేస్తున్న మహిళలు



దుర్గి: కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు



మాచవరం శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



అమరావతి: కార్తీకదీపాల వెలుగులో ఆలయ ప్రాంగణం

అమరావతి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కార్తీకపౌర్ణమి సందర్భంగా అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వరాలయంలో వేలాది భక్తుల సందర్శన, కార్తీకదీపాలతో సందడి వాతావరణం నెలకుంది. మంగళవారం రాత్రికే వివిధ ప్రాంతాల నుండి ఆలయానికి చేరుకున్న భక్తులు బుధవారం ఉదయం 3గంటల నుండి కృష్ణానదిలో స్నానాలు ఆచరించి నదీతీరం, ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. సాయంత్రం వరకు కార్తీక దీపాల వెలుగులతో అమరేశ్వరాలయ ప్రాంగణం, కృష్ణాతీరం కాంతులీనింది. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులుదీరారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణప్రసాద్ దంపతులు పూజలు నిర్వహించారు. భక్తులకు దాతలు ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు. దేవస్థాన సహాయకమిషనర్ రేఖ పర్యవేక్షణలో భక్తులకు ఏర్పాట్లుచేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మండల వైద్యాధికారులు ఆలయ ప్రాంగణంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.

● క్రోసూరు: క్రోసూరు మండలంలో పలు శివాలయాలు కార్తీకదీప కాంతులీనాయి. క్రోసూరులోని పురాతన మల్లికార్జునస్వామి ఆలయాన్ని తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శించి దీపాలు వెలిగించారు. మండలంలోని పీసపాడు, 88 తాళ్ళూరు, దొడ్లేరు, అందుకూరు, బాలెమర్రు, ఊటుకూరు గ్రామాల్లో కూడా వేడుకలు జరిగాయి. ఆలయాల్లో జ్వాలా తోరణాలు ఏర్పాటు చేశారు. క్రోసూరు కొండచుట్టూ భక్తులు గిరిప్రదక్షణ చేశారు. ముందుగా క్రోసూరు కొండపై ఉన్న నరసింహస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మన ఊరు, మన దేవాలయాలు సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ ఎదురుగా ఉన్న నరసింహస్వామి, వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలను సందర్శించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ సభ్యులు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ షేక్‌మస్తాన్, కర్నాటి కృష్ణారావు, మన్నెం శ్రీను, హనుమంతరావు, గురునాథం పర్యవేక్షించారు.

● బెల్లంకొండ: బెల్లంకొండ శివాలయంలో కార్తీకపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహిళలు, భక్తులు భారీగా తరలివచ్చి శివాలయంలో ప్రత్యేక పూజలతోపాటు ఆలయ ఆవరణలో కార్తీక దీపారాధనలు చేశారు. బెల్లంకొండ, నాగిరెడ్డిపాలెం, మాచాయపాలెం, వన్నాయపాలెం గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. దేవదాయశాఖ మండల అధికారి కోటిరెడ్డి ఆధ్వర్యంలో జ్వాలాతోరణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ శాఖ జూనియర్ అసిస్టెంట్ జాలయ్య పాల్గొన్నారు.

● రెంటచింతల: కృష్ణానది ఒడ్డున సత్రశాల శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి, శివాలయాలు, తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే కృష్ణానదిలో స్నానమాచరించి పూజలు చేశారు. టీడీపీ సీనియర్ నేత గొంటు ఆదిరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు 2వేల మందికి అన్నదానం చేశారు. పూజలు, హోమాలు చేశారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. జ్వాలాతోరణం, కోటి దీపోత్సవం నిర్వహించారు. ఎండోమెంట్ ఈవో గాదే రామిరెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ జీవీ శివయ్య, వివిధ ఆలయాల చైర్మన్లు నాశం పెదబాబు, కట్టమూరి నాగేశ్వరరావు, కొత్త గోపాలరావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● వెల్దుర్తి: శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాలకు పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు శివలింగాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. మండలంలోని ఉప్పలపాడు బుగ్గ మల్లయ్యస్వామి, గొట్టిపాళ్లలోని మార్కండేయస్వామి, యర్రబాలెంలోని బాలనాగేంద్రస్వామి, గుండ్లపాడులోని శివాలయాలకు భక్తులు అధికంగావచ్చి పూజలు నిర్వహించారు.

● దుర్గి: మండలంలో కార్తీక పౌర్ణమి ఘనంగా నిర్వహించారు. వేకువజామునే శివాలయాలకు చేరుకొని కార్తీక దీపాలను వెలిగించి స్వామివార్లను దర్శించుకున్నారు. దుర్గిలోని శివాలయానికి భక్తులు పోటెత్తారు.

● మాచవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు స్నానాలు ఆచరించి ఆయా గ్రామాల్లోని శివాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివాలయాలకు వెళ్ళి మహిళలు దీపాలు వెలిగించారు. మోర్జంపాడు శివారు, బుగ్గమల్లేశ్వస్వామి ఆలయంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల: కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండి మహిళలు శివాలయాలకు చేరుకొని దీపారాధనలు చేసి స్వామివార్లను దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయాల్లో జ్వాలాతోరణం నిర్వహించారు. పట్టణంలోని శివాలయం, నాగులగుడి, భోళాలింగేశ్వరస్వామి ఆలయం, గుత్తికొండబిలం, గంగమ్మతల్లి దేవాలయం, కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మహిళలు అధిక సంఖ్యలో కార్తీకదీపాలు వెలిగించి, పూజలు చేశారు. చినఅగ్రహారంలో శ్రీగంగా పార్వతి సమేత చంద్రమౌళేశ్వరస్వామి ఆలయంలో దీపారాధనలు, జ్వాలాతోరణం నిర్వహించారు.

● దాచేపల్లి: దాచేపల్లి మండలం భట్రుపాలెం శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో స్వామివారి ప్రత్యేక పూజల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. రైతులంతా పాడిపంటలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. దేవదాయ శాఖ ఆలయ అభివృద్ధి కమిటీ, అన్నదానకమిటీ ఆధ్వర్యంలో ఎంపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

● దాచేపల్లి: దేవాలయాలు భక్తులతో నిండిపోయాయి. బుధవారం ఆలయాల్లో కోటి లక్షా 365 ఒత్తులతో దీపారాధనలు చేశారు. భక్తులంతా వేకువజామునే ఆలయాల్లో జరుగుతున్న ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొన్నారు. సాయంత్రం జ్వాలా తోరణాన్ని తిలకించారు.

● నకరికల్లు: మండలంలోని దేవాలయాల్లో వైభవంగా నిర్వహించారు. కుంకలగుంటలోని భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్రస్వామి దేవాలయంలో కల్యాణోత్సవం నిర్వహించారు. తొలుత గణపతి పూజ, ఉత్కంఠ వీరభద్రస్వామికి విశేషాభిషేకాలు చేశారు. చేజర్లలోని కపోతేశ్వర స్వామి ఆలయం, నరసింగపాడులోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, మరకతలింగ చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. భస్మాభిషేకం చేశారు. గంగా అన్నపూర్ణాదేవిని ప్రత్యేకంగా అలంకరించారు. గుండ్లపల్లిలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. రూపెనగుంట్లలోని గంగాపార్వతీ సమేత నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అలంకరణ చేశారు. జ్వాలా తోరణం నిర్వహించారు. నరసింగపాడులోని మరకతలిం గ చంద్రమౌళేశ్వరుని విశేషంగా అలంకరించారు. స్వామివారికి భస్మాభిషేకం చేశారు. ఆలయ ధర్మకర్త పమిడిమర్రి శ్రీనివాసశర్మ నిర్వహించారు.

● సత్తెనపల్లి రూరల్: మండలంలోని కంటెపూడి, కొమెరపూడి, పాకాలపాడు, రెంటపాళ్ళ, పెద మక్కెనతో పాటు పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలకు భక్తులు వేకువజామునే వచ్చి





నకరికల్లు: ప్రత్యేక అలంకరణలో నరసింగపాడులోని గంగా అన్నపూర్ణాదేవి, మరకత లింగ చంద్రమౌళేశ్వర స్వామి

దీపాలు వెలిగించారు.

● సత్తెనపల్లి: కార్తీకపౌర్ణమి సందర్భంగా అచ్చంపేట రోడ్డులో శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో జ్వాలా తోరణం జరిగింది. అధికసంఖ్యలో భక్తులు తిలకించారు. ఉపవాస దీక్షతో భక్తులు ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. గుంటూరు రోడ్డులో ఉన్న సనారి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమంలో జ్వాలా తోరణం, లక్ష దీపోత్సవం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పూజలు చేశారు. పట్టణంలోని కొత్తపేట, మహాలక్ష్మి చెట్టు వద్ద మహిళలు తెల్లవారుజామునుంచే దీపారాధనలు, మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.



అమరావతి: కృష్ణమ్మకు హారతులను తిలకిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్ దంపతులు, దేవస్థాన చైర్మన్ మురళీకృష్ణప్రసాద్ దంపతులు

కన్నుల పండువగా కృష్ణమ్మకు హారతులు

● వీక్షించిన వేలాది మంది భక్తులు

అమరావతి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి) కార్తీకపౌర్ణమి సందర్భంగా పవిత్ర కృష్ణానదికి సాయంత్రం అమరేశ్వరాలయ అర్చకులు పంచ హారతులను సమర్పించారు. ముందుగా స్వామివార్ల ఉత్సవమూర్తులను గ్రామోత్సవం నిర్వహించారు. నదీతీరంలో స్వామివార్లకు పూజలు నిర్వహించి కృష్ణమ్మకు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్ దంపతులు సారే సమర్పించారు. అనంతరం అర్చకులు కృష్ణానదికి దూప, నంది, నాగ, నక్షత్ర, కుంభ, పంచ, కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం స్వామివార్లకు హంసవాహనంపై తెప్పోత్సవం నిర్వహించారు. చైర్మన్ మురళీకృష్ణప్రసాద్ దంపతులు తిలకించారు. కార్యక్రమంలో ఈఓ రేఖ, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలపై ప్రజాభిప్రాయ సదస్సు



చింతపల్లిలో ఇసుక తవ్వకాలపై ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో పాల్గొన్న జేసీ సూరజ్ ఘనోరే

అచ్చంపేట, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతపల్లి కృష్ణానదిలో ఇసుక తవ్వకాలకు సంబంధించి కాలుష్యనియంత్రణ మండలి అనుమతులకు గ్రామ సచివాలయం వద్ద బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ సదస్సు జరిగింది. సదస్సుకు కాలుష్యనియంత్రణ మండలి ఇంజనీరు నజీరాబేగం అధ్యక్షత వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ఘనోరే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా మైనింగ్ అధికారి నాగిని తవ్వకాల నియమ నిబంధనల గురించి వివరించారు. చింతపల్లి సర్వే నెంబరు 186లో పది హెక్టార్లలో ఇసుక తీసేందుకు అనుమతుల కొరకు వివరించారు. ఈ సందర్భంగా పర్యావరణ వేత్తలు చెన్నకేశవరెడ్డి, సుధానందరెడ్డి మాట్లాడుతూ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సమీప గ్రామాలకు పర్యావరణ సమస్యలు, లారీల వల్ల పైర్లకు నష్టం లేకుండా చూడాలని చెప్పారు. సదస్సులో ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, ఎంపీపీ భూక్యా స్వర్ణమ్మ రమేష్ నాయక్, బత్తుల శ్రీనివాసరావు, పోట్ల శ్రీను, పసుపులేటి పాపిరెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ పీవీ నాగరాజు, ఎంపీడీవో కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోగంటివారిపాలెంలో పత్తి పైర్ల పరిశీలన

జేసీ సూరజ్ ఘనోరే కోగంటివారిపాలెంలోని పత్తిపొలాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పత్తిలో దిగుబడి తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏవో వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

మాచర్ల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ సమయంలో చేసిన సేవలకు గాను పట్టణ మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు ఉత్తమ అధికారిగా కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ వేణుబాబును అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఈ సుభాని, ఆర్వో విష్ణువర్ధన్, ఆర్ఐ ఆశిష్, వెంగయ్య పాల్గొన్నారు.

బెల్లంకొండ కోటను అభివృద్ధి చేయండి

బెల్లంకొండ, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ కోటను అభివృద్ధి పరచాలని కలెక్టర్ కృతికా శుక్లాకు బెల్లంకొండ కోట అభివృద్ధి కన్వీనర్ కల్లి శివారెడ్డి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కోట ప్రాముఖ్యతను కలెక్టర్‌కు వివరించారు. అక్కడే ఉన్న జిల్లా ఫారెస్టు అధికారి జీ కృష్ణప్రియతో మాట్లాడి సదరు ఫైల్‌పై సంతకం పెట్టినట్టు పేర్కొన్నారు.

ఔటర్ రింగ్‌రోడ్‌కు పూలింగ్‌లో భూములు తీసుకోవాలి

అమరావతి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): అమరావతి మండలంలోని లింగాపురం, ధరణికోట గ్రామాలలో నిర్మించనున్న ఔటర్‌రింగ్‌రోడ్‌కు భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో రెండు గ్రామాల రైతులు బుధవారం జేసీ సూరజ్ ఘనోరేను కలసి వినతిపత్రం అందజేశారు. దిడుగు వచ్చిన జేసీ సూరజ్, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, తహసీల్దార్‌ల సమక్షంలో రైతులు తమ భూములను పూలింగ్ ద్వారా తీసుకోవాలని కోరారు.

తూనికలు, కొలతల అధికారుల దాడులు

కారంపూడి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): కారంపూడి పట్టణంలో తూనికలు, కొలతలు అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో రెండు షాపుల్లో గడువు ముగిసిన, కల్తీ ప్రొడక్ట్స్ అమ్ముతుండడాన్ని గుర్తించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా, తూనిక కొలతల విషయంలో జాగ్రత్త వహించకపోయినా, గడువు ముగిసిన కల్తీ ప్రొడక్ట్స్ అమ్మినా చర్యలు తీసుకుంటామన్నారు.

నారా రోహిత్‌తో సమావేశమైన ఎమ్మెల్యే యరపతినేని



సినీ నటుడు నారా రోహిత్‌తో ఎమ్మెల్యే యరపతినేని

రెంటచింతల,నవంబరు 5(ఆంధ్రజ్యోతి): సినీ నటుడు నారా రోహిత్‌తో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం రాత్రి రెంటచింతలలో సమావేశమయ్యారు. గత నెల 30వ తేదీన రెంటచింతలకు చెందిన లేళ్ల శిరీషను రోహిత్ వివాహమాడారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రెంటచింతలకు వచ్చిన రోహిత్‌తో యరపతినేని గంటపాటు భేటీ అయి పలు విషయాలపై మాట్లాడారు. మండలంలోని టీడీపీ నేతలంతా రోహిత్‌తో సమావేశమై శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో లేళ్ల నాగేశ్వరరావు, వెంకటరమణ, జీ వాసు, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పీఎం జన్‌మన్ పథకంపై చెంచులకు అవగాహన

కారంపూడి, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒప్పిచర్లలో బుధవారం చెంచులకు పీఎం జన్‌మన్ పథకంపై అధికారులు అవగాహన కల్పించారు. చెంచులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ గంగనపల్లి పుష్పలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీటీడబ్ల్యూవో అమర వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేశ్వరరావు, సీహెచ్‌వో మల్లయ్య, హౌసింగ్ ఏఈ బాబురావు, ఏపీవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజు కుటుంబానికి అండగా ఉంటాం

గురజాలటౌన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): గోవిందరాజు కుటుంబానికి తాను, టీడీపీ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గోగులపాడులో రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన యంగ్ర గోవిందరాజు కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న గోవిందరాజుకు రూ.5లక్షల బీమా నగదు చెక్కును పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌లో కుటుంబసభ్యులకు అందజేశారు.

అభివృద్ధి బాటలో మత్స్యకారుల కాలనీ

● రూ.2.6 కోట్లతో నూతన రోడ్లకు శంకుస్థాపన

విజయపురిసౌత్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోని నాగార్జున సాగర్‌లోని మత్స్యకారుల కాలనీ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కృషితో అభివృద్ధి బాట పట్టింది. ఈ గ్రావెల్ రహదారిని సీసీ రోడ్డుగా నిర్మించేందుకు బుధవారం ప్రాజెక్ట్ అధికారులు, కూటమి నేతలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ ఈఈ రమేష్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కాలనీలో రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చొరవతో రూ.5కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే ఎయిర్ స్ట్రిప్, బయ్యారం రహదారిని రూ. 2.4 కోట్లతో నిర్మించినట్లు చెప్పారు. సాగర్ క్యాంపు, డౌన్ మార్కెట్‌లో సీసీ రోడ్లను రూ. 2.6 కోట్లతో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గడిపూడి శ్రీనివాసరెడ్డి, డీఈ మురళీధర్, ఏఈ సుధాకర్, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, సీహెచ్ అప్పలరాజు, గంటా ధనుంజయరావు, దేవుడు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో కూటమి నేతలు, అధికారులు

ఎస్టీయూ(ఏపీ) నూతన కార్యవర్గం

అచ్చంపేట, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): అచ్చంపేట మండల శాఖ ఎస్టీయూ(ఏపీ) కౌన్సిల్ సమావేశం జరిగింది. నూతన అధ్యక్షులుగా గంధం గంగయ్య, ప్రధానకార్యదర్శిగా గుడిమెట్ల అనీల్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయులు బత్తుల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కౌన్సిల్ అబ్జర్వర్‌గా రవికాంత్‌రెడ్డి వ్యవహరించారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

కారంపూడి: మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. స్థానిక ఇందిరానగర్ కాలనీలోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జి.భాస్కరరావు, ప్రధానకార్యదర్శిగా వీ వెంకటేశ్వర్లునాయక్, మహిళా కార్యదర్శిగా వెంకటేశ్వరమ్మ, ఉపాధ్యక్షులుగా ఎండీ షకీల్ అహ్మద్, షేక్ రబ్బాని ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి రవికుమార్, రాష్ట్ర కౌన్సిలర్ విజయలక్ష్మి, కుటుంబరావు, ఆంజనేయులు, బాబునాయక్, పుల్లమ్మ, రవికిరణ్ పాల్గొన్నారు.







సమగ్ర శిక్షలో.. సీజనల్ దోపిడీ

● సీజనల్ హాస్టల్స్ పేరుతో ఏటా నిధులు స్వాహా

● మిర్చిగోదాములు, షెడ్లలో వసతి ● అర్హత లేని స్వచ్ఛంద సంస్థలకు బాధ్యతలు ● గతేడాది రూ. 25 లక్షల ఖర్చు..


గుంటూరు : నల్లపాడు రోడ్డులో మిర్చిగోదాములో తొడాలు తీస్తున్న వలస కూలీల పిల్లలు

ఓ రేకుల షెడ్డును.. ఆయా పేరుతో వృద్ధురాలని కూర్చోబెట్టి సీజనల్ హాస్టల్‌గా మార్చేస్తారు... మిర్చి నిల్వ చేసే గోదాములో పదిమంది చిన్నారులను కూర్చోబెట్టి వారికి పలక, బలపం ఇచ్చి కూర్చోబెడతారు. మరోచోట రెండు భవనాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో విద్యార్థులు కూర్చోబెడతారు. కనీసం సీజనల్ హాస్టల్ నిర్వహించే సంస్థ బోర్డు కూడా బయట కనిపించదు. ఇదీ జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు సీజనల్ హాస్టల్స్ నిర్వహిస్తున్న తీరు. సమగ్ర శిక్షలో కొందరు అధికారులు తమ బినామీయులైన స్వచ్ఛంద సంస్థలతో సీజనల్ హాస్టల్స్ పెట్టించి.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు స్వాహా చేస్తున్నారు. ఈ భారీ దోపిడీకి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశారు. గతేడాది ఇదే తరహాలో భారీగా దోపిడీ చేసి.. ఈ ఏడాది రెట్టింపు సంఖ్యలో హాస్టల్స్ ఏర్పాటు చేస్తున్నారు.

గుంటూరు (విద్య) నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పొట్ట చేతపట్టుకొని ఉపాధి కోసం బిహార్, ఒడిశా, ఝార్ఖండ్, యూపీ తదితర రాష్ట్రాల నుంచి ఏటా వేల సంఖ్యలో కార్మికులు గుంటూరు జిల్లాకు వలస వస్తారు. గుంటూరు నగరంలోని మిర్చి యార్డు, రూరల్ ప్రాంతాల్లోని క్వారీల్లో పని చేస్తారు. వారితో పాటు వచ్చిన పిల్లలు కార్మికులుగా మారకుండా వారి భాషలోనే విద్యా బుద్ధులు చెప్పించి.. పాఠశాలలకు పంపించడం కోసం ప్రభుత్వం సమగ్రశిక్ష ద్వారా సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేస్తుంది. ఇక్కడ విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్య నేర్పించి, ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేర్పించాలి. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందజేయాలి.

నిధులు స్వాహా...

వలస కార్మికుల పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా నిధులు కేటాయిస్తుంది. నవంబరు నుంచి ఏప్రిల్ వరకు దాదాపు ఆరు నెలల పాటు ఈ సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేస్తారు. ఇందు కోసం ఏటా దాదాపు రూ.50లక్షల వరకు కేంద్రం విడుదల చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో హాస్టల్స్ ఏర్పాటులో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అర్హతలేని వారు స్వచ్ఛంద సంస్థల ముసుగులో హాస్టల్స్ ఏర్పాటు చేసి నిధులు స్వాహా చేస్తున్నారు. విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు చూసి.. సమగ్ర శిక్షకు బిల్లులు పెడుతున్నారు. వచ్చిన నిధుల్లో కొంత సమగ్ర శిక్షలోని కొంతమంది అధికారులకు ఇవ్వడంతో వారు హాస్టల్స్ పర్యవేక్షణ గాలికి వదిలేస్తున్నారు.

రికార్డులకే పరిమితం..

రికార్డుల్లో మాత్రం హాస్టల్స్ పరిమితమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మిర్చి గోదాముల్లో, క్వారీల్లో తల్లిదండ్రులతో కలిసి పనిలో నిమగ్నమై కనిపిస్తారు. కొంతమంది పిల్లలు రోడ్ల పక్కన వ్యర్థాలు ఏరుకోవడం, వర్షపు గుంతల్లో చేపలు పడుతూ కనిపిస్తారు. ఈ పిల్లలందరూ సీజనల్ హాస్టల్స్ లోనే తప్పనిసరిగా ఉండేలా సమగ్రశిక్ష, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలి.. అయితే తూతూ మంత్రంగా నిర్వహించడంతో పిల్లలు కొద్దిసేపు హాస్టల్స్‌లో ఉండి బయటికి వెళ్లిపోతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్నిచోట్ల అసలు హాస్టల్స్ నిర్వహణ కూడా అస్తవ్యస్తంగా మారింది.

పక్కదారి పట్టిన వసతి..

- మిర్చి యార్డు ఎదురుగా ఉన్న రామిరెడ్డి నగర్ లో రెండు సీజనల్ హాస్టల్స్‌ను ఒకే స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. ఇక్కడ ఒక్కో హాస్టల్‌లో 40 మందికి పైగా విద్యార్థులు ఉన్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. వాస్తవంగా ఒక హాస్టల్‌లో 15 మంది లోపే విద్యార్థులు ఉన్నట్లు స్థానికులు చెప్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే టిఫిన్ చేసి బయటికి వెళ్లారని మధ్యాహ్న భోజన సమయానికి అందరూ వస్తారని నిర్వాహకులు చెప్పడం గమనార్హం.
- చిలకలూరిపేట రోడ్డులోని ఏసుభక్త నగర్ పక్కన సీజనల్ హాస్టల్‌ను మిర్చి గోదాములో నిర్వహిస్తున్నారు. చుట్టూ మిర్చి తొడాలు తీసే గోదాములు ఉండడంతో మిర్చి కోరుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఈ గోదాములో ఫ్యాను కూడా లేకపోవడంతో పిల్లల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ హాస్టల్‌కు చెందిన కొంతమంది పిల్లలు రోడ్ల పక్కన వ్యర్థాలు ఏరుకోవడం, వర్షపు నీటి కుంటల్లో చేపలు పట్టడం చేస్తున్నారు.
- సెంట్రల్ వేర్ హౌస్ (చిలకలూరి పేటరోడ్డులో) పక్కనే మరో హాస్టల్ ఉంది. ఆయా తప్ప హాస్టల్‌లో కనీసం ఒక్క విద్యార్థి కూడా లేడు. ఈ రేకులు షెడ్డు చిన్న గాలికే ఎగిరిపోయే పరిస్థితిలో ఉంది. ఉదయం టిఫిన్ చేసి విద్యార్థులు బయటకు వెళ్లినట్లు ఆయా చెబుతోంది.
- మిర్చి యార్డ్ పక్కనే సాయినగర్‌లో ఉన్న మరో సీజన్ హాస్టల్ పేరుతో.. రెండు భవనాల మధ్య చిన్న ఖాళీ స్థలంలో విద్యార్థుల్ని కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారు. ఇలాంటి సీజనల్ హాస్టల్స్ నిధులు స్వాహా కోసమే నిర్వహిస్తున్నారా అనే అనుమానం ఎవరికైనా వస్తుంది.


గుంటూరు : ఏసుభక్తనగర్‌లో మిర్చిగోదాములో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టల్


గుంటూరు : ఏసు భక్తనగర్(చిలుకలూరిపేట రోడ్డులో) సీజనల్ హాస్టల్ పక్కన మురుగుకాల్వలో చేపలు పడుతున్న వలసకూలీల పిల్లలు

వారికి అర్హత ఉందా..?

వలస కూలీల పిల్లల కోసం ఏర్పాటు చేసే సీజనల్ హాస్టల్స్ నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలకు అర్హత ఉందా లేదా అనే విషయం సమగ్ర శిక్షలో అధికారులు పట్టించుకోవడం లేదు. ఓ నలభై మంది పిల్లల్ని పోగు చేసి ఒక గదిలో కుక్కి పాఠాలు చెబుతున్నట్లుగా ఫొటోలు తీసి పంపితే చాలు సీజనల్ హాస్టల్ మంజూరు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో హాస్టల్ నిర్వహణకు ఏటా రూ.లక్షల ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు రాస్తున్నారని.. ఫిర్యాదులు ఉన్నాయి. ఇప్పటికైనా వీటి పర్యవేక్షణ గురించి ఆలోచించకపోతే ప్రభుత్వ లక్ష్యం వృథా అవుతుందని, వలస కార్మికుల పిల్లలు బాల కార్మికులుగానే మారిపోతారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


నిర్మానుష్యంగా ఉన్న సూర్యలంక సముద్రతీరం

నిశ్శబ్దంగా.. సూర్యలంక తీరం

● కార్తిక పౌర్ణమి వేడుకలకు దూరం 'మొంథా' వల్ల తొలిసారి వెలగని దీపాలు

బాపట్ల, నవంబరు 5(ఆంధ్రజ్యోతి) : కార్తిక మాసంలో భక్తులతో సందడిగా ఉండే సూర్యలంక సముద్ర తీరం ఈ ఏడాది నిర్మానుష్యంగా మారింది. సముద్రుడికి 15 రోజులుగా పూజలు అందలేదు. గతేడాది పౌర్ణమి రోజు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పార్టీ శ్రేణులు, పండితులు, భక్తులతో కలిసి సముద్ర హారతినిచ్చారు. లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ఆహారం తీసుకున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో సముద్రతీరంలోకి భక్తులను, పర్యాటకులను అనుమతించలేదు. కార్తిక మాసంలో ఇన్ని రోజులపాటు సముద్ర తీరానికి ప్రవేశం కల్పించకపోవడం ఇదే తొలిసారి. సముద్రగర్భంలో ఏర్పడిన గుంతల వల్ల ప్రమాదాలను గ్రహించి అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.


సూర్యలంకరోడ్డులో బైపాస్ ఆర్‌వోబీ పక్కనే చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలను తీరానికి వెళ్ళకుండా ఆపుతున్న పోలీసులు

ప్రకాశం బ్యారేజి దిగువకు 70,275 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతోపాటు మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుంచి 75,474 క్యూసెక్కుల వరద నీరు బుధవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతుండగా 70,275 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా తూర్పు డెల్టా కాలువకు 2011, పశ్చిమ డెల్టాకు 3007, గుంటూరు చానల్‌కు 181 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు జేఈ తెలిపారు.

సాగర్ ప్రాజెక్ట్‌లో 311.14 టీఎంసీలు..


విజయపురిసౌత్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నీటిమట్టం బుధవారం నాటికి 589.70 అడుగులు ఉంది. ఇది 311.14 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10 వేలు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,576, ఎస్ఎల్‌బీసీ ద్వారా 600, మొత్తం ఔట్ ఫ్లో 44,176 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 44,176 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలలో 43.35 టీఎంసీలు..

అచ్చంపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 43.35 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 33,260 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మొత్తం 17 వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

గేటు వెలికితీతకు నిపుణుల కృషి

రెంటచింతల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులోని విద్యుత్ ఉత్పత్తి చేసే తుప్పుపట్టిన ఇన్ టేక్ వాటర్ గేట్‌ను వెలికి తీసే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఐదు రోజుల నుంచి నిలిచిపోయిన ఉత్పత్తిని పునరుద్ధరించడానికి నెల్లూరు నుంచి వచ్చిన సీ డైవర్స్ నిపుణులు స్థానిక ఇంజనీర్లతో కలిసి చేస్తున్న కృషి బుధవారం రాత్రికి ఓ కొలిక్కి వచ్చే అవకాశాలున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ పేర్కొన్నారు. 36 టన్నుల బరువు ఉండే ఈ గేట్‌ను పైకి తీసి ప్రత్యామ్నాయంగా స్టాప్ లాక్ గేట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.భూమి ఉపరితలం నుంచి 45 అడుగల లోతులో ఉండే వాటర్ గేట్‌ను బయటకు తీయడంలో పేరున్న ఇంజనీరింగ్ నిష్ణాతులు రంగంలో దిగారు. తొలుత 2017 జనవరి 9 నుంచి ఒక యూనిట్ ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించగా అదే నెలలో మరో యూనిట్ ద్వారా విద్యుత్‌ను తయారు చేశారు. ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినప్పటి నుంచి ఎటువంటి అంతరాయలేకుండా ఉత్పత్తి జరుగుతూనే ఉంది. లక్ష్యానికి మించి విద్యుత్‌ను తయారు చేసి పలుమార్లు అవార్డులు, రివార్డులు అందుకున్న చరిత్ర కూడా ఈ ప్రాజెక్టు సొంతం.


ప్రకాశం బ్యారేజ దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు


టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో మరమ్మతులు చేస్తున్న ఇంజనీరింగ్ నిపుణులు

◀◀◀

నరసరావుపేటలో

ఏసీబీ తనిఖీలు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రూ.35,000 నగదు.. రికార్డులు స్వాధీనం

నరసరావుపేట లీగల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. కార్యాలయంలో సిబ్బంది, అధికారులు బయటకు వెళ్లకుండా తలుపులు వేసిన అధికారులు తనిఖీలు చేపట్టారు. బుధవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైన తనిఖీలు రాత్రి 8 గంటల వరకు కొనసాగుతూనే ఉన్నాయి. కార్యాలయంలో లెక్కల్లో చూపని 35,000 నగదుతో పాటు పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ ఏఎస్పీ మహేంద్రమాతే తెలిపారు. తనిఖీల సమయంలో కార్యాలయంలో ఉన్న దస్తావేజులు రాసే వ్యక్తులను ప్రశ్నించారు. ఏసీబీ తనిఖీలతో ఆ ప్రాంతంలోని దస్తావేజులు రాసే వారు వారి కార్యాలయాలను మూసివేశారు. కార్యాలయంలో అవినీతి జరుగుతుందన్న ఫిర్యాదుల మేరకు ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. తనిఖీలతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. తనిఖీల్లో ఏసీబీ సీఐలు వీవీ సురేష్‌బాబు, మన్మధరావు, ఎస్ఐలు ముకుంద, జయభారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు

తెనాలి ఐకానిక్.. ఇక కనుమరుగు

● 60 ఏళ్లు సేవలు అందించిన మున్సిపల్ కార్యాలయ భవనం

● పీపీపీ విధానంలో అధునాతన నిర్మాణానికి శ్రీకారం

● అందాక కూరగాయల మార్కెట్ భవనంలో కార్యకలాపాలు


తెనాలి మున్సిపల్ కార్యాలయ భవనం

తెనాలి అర్బన్, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): తెనాలి పట్టణంలో ఐకానిక్‌గా నిలిచిన మున్సిపల్ కార్యాలయ భవనం కనుమరుగు కానుంది. 60 ఏళ్లపాటు సేవలు అందించిన ఈ భవనం శిథిలావస్థకు చేరడంతో పీపీపీ విధానంలో అత్యాధునిక భవనాన్ని నిర్మించేందుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలి పట్టణానికి మరో మకుటయమైన వసతిని అందించాలని నిర్ణయించారు. ఆయన గత పాలనలో విశాలమైన కూరగాయల మార్కెట్ భవనం, నాలుగు లేన్ల రహదారి వంటి పలు వసతులు తెనాలికి సమకూర్చారు. 1959లో అప్పటి మంత్రి ఆలపాటి వెంకట్రామయ్య పేరిట చేపట్టిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని నాటి మంత్రి దామోదరం సంజీవయ్య శంకుస్థాపన చేయగా, 1966 మేలో రాష్ట్ర ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయాన్ని కొత్తపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించేవారు. 1909లో తెనాలి మున్సిపాలిటీగా ఆవిర్భవించి 1965లో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తింపు పొందింది. తెనాలి ప్రాధాన్యతను ప్రజలకు అందించే అన్ని రకాల ప్రసార సాధనాలు ఈ భవనాన్ని ఐకానిక్‌గా చూపేవి. ఏ రాజకీయ పార్టీ అయిన, ఏ సామాజిక వర్గం అయినా ఈ కార్యాలయం ముంగిటే సభలు, సమావేశాలు జరిపేవి. రాష్ట్ర, జాతీయ, నాయకులతో పాటు సినీనటుల సభలు ఇక్కడే జరిగేవి. మూడు అంతస్తుల్లో ఉన్న ఈ భవనం ఎక్కి మరి అభిమానులు తమ నేతలను తనివితీరా చూసుకునేవారు. మున్సిపల్ కార్యాలయ సేవలను మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ భవనంలోకి తరలిస్తున్నారు. ఇప్పటికే పలు విభాగాలకు ఏర్పాట్లు పూర్తి కాగా మరికొన్ని విభాగాలు ఇక్కడకు రావాల్సి ఉంది. ఇక నుంచి పట్టణ ప్రజలు మున్సిపల్ సేవలను కూరగాయల మార్కెట్ భవనంలోని మూడవ అంతస్తులో ఉన్న కార్యాలయం నుంచి అందుకోవాలి. నాల్గవ అంతస్తులో జీఎస్టీ కార్యాలయం నిర్వహిస్తుండగా ఒకటి రెండవ అంతస్తులు కూరగాయ మార్కెట్‌కు కేటాయించారు. పై అంతస్తుకు చేరుకోవడానికి ఒకే లిఫ్ట్ ఉండగా మరో రెండు లిఫ్టులు మరమ్మతుల్లో ఉన్నాయి. వీటిని బాగు చేయడంతో పాటు కార్యాలయంలో ఏ విభాగం ఎక్కడుందో సూచించే వివరాలను అధికారులు ఏర్పాటు చేయాల్సి ఉంది.


కూరగాయల మార్కెట్ భవనం


మూడో అంతస్తులో ఏర్పాటు అవుతున్న విభాగాలు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

30న నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్

వినుకొండ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విజేత కాన్సెప్ట్ స్కూల్‌లో ఈ నెల 30న నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు శ్రీసాయి మధుర ఎడ్యుకేషనల్ సొసైటీ బుధవారం తెలిపారు. ప్రవేశ పరీక్షకు మూడో తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకావచ్చన్నారు. 30వ తేదీ 10.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల ఈ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షకు ఈ నెల 25లోపు రిజిస్ట్రేషన్ చేసుకుని హాల్ టిక్కెట్ పొందాలని వారు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం 9966655617, 9490035486 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గుండ్లకమ్మ నది వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

నూజెండ్ల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండ్లకమ్మ నదీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేశారు. తంగిరాల, పాత నాగిరెడ్డిపల్లి, పీ అన్నవరం, తెల్లబాడు, పువ్వాడ తదితర గ్రామాల్లో గుండ్లకమ్మ నది దాటే లోలెవల్ చప్టాలు, రేవుల వద్ద పంచాయతీ కార్యదర్శులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

ఈవోపీఆర్‌డీగా మొహిద్దీన్


షేక్ గౌస్ మొహిద్దీన్

బొల్లాపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈవోపీఆర్‌డీగా బుధవారం షేక్ గౌస్ మొహిద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై బొల్లాపల్లి ఈవోపీఆర్‌డీగా బాధ్యతలు స్వీకరించారు.

23న భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

నరసరావుపేట కల్చరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న గీతా జయంతి పురస్కరించుకుని భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించనున్నారు. బుధవారం గీతా మందిర్‌లో కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని నిర్వాహకులు ఆవిష్కరించారు. కరపత్రాలను ఉమ్మడి గుంటూరు జిల్లా టీటీడీ సమన్వయకర్త అమ్ముడు, రత్నాకరం రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 9989023329ను సంప్రదించాలన్నారు.

అరుణాచలంలో పల్నాడు భక్తుల అన్నదానం

వినుకొండ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని అరుణాచలం (తిరువణ్ణామలై) క్షేత్రంలో పల్నాడు జిల్లా వాసుల ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. అరుణాచలేశ్వర అన్నదాన సేవా సమాజం ఆధ్వర్యంలో ప్రతినెలా పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా వినుకొండ, సత్తెనపల్లి, పిడుగురాళ్ల ప్రాంతాలకు చెందిన కొంతమంది భక్తులు ఒక సమూహంగా ఏర్పడి దాతల సహాయ సహకారాలతో గత 25 నెలలుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పారెళ్ళ మల్లికార్జునరావు, ఆరేపల్లి ఏడుకొండలు, కమిటీ ముఖ్యులు ఎ.నాగసత్యనారాయణ, బి. కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

6 నుంచి ఉపాధి హామీ గ్రామ సభలు

శావల్యాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై తుదివిడత గ్రామ సభలను ఈ నెల 6వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య బుధవారం తెలిపారు. ఆయా గ్రామాల్లో గుర్తించిన అభివృద్ధి పనులను గ్రామసభల్లో ప్రజలకు వివరించి 60:40 ఆమోదంతో పంచాయతీ తీర్మానం చేయాలన్నారు.

మూడు వార్డులలో పలు శంకుస్థాపనలు

చిలకలూరిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మూడు వార్డులలో రూ.35లక్షల విలువైన అభివృద్ధి పనులకు బుధవారం మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని శంకుస్థాపన చేశారు. 32వ వార్డులో రూ.16లక్షలతో, 34వ వార్డులో రూ.8.7లక్షలతో రోడ్లు, 37వ వార్డులో రూ.9.5 లక్షలతో కాల్వల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, కోటనాయక్, రాజేంద్ర పాల్గొన్నారు.

శ్మశాన వాటికను పరిశీలించిన తహసీల్దార్

చిలకలూరిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్థానికుల విజ్ఞప్తి మేరకు చిలకలూరిపేట తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ బుధవారం ఓగేరు వాగు నీటిలో మునిగిపోయిన బొందిలిపాలెం శ్మశాన వాటికను పరిశీలించారు. పట్టణ పరిధిలో కొత్త శ్మశాన వాటికల కోసం ప్రతిపాదనలు పంపిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కారు అదుపు తప్పి బోల్తా

నాదెండ్ల, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కారు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా కొట్టిన సంఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయ పడ్డారు. గుంటూరు నుంచి చిలకలూరిపేట వైపు వెళ్తున్న కారు గణపవరం గ్రామ పరిధిలోని పరంధామయ్య కాటన్ కంపెనీ సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై వెళ్తున్న ఒక యువకుడు, కారు నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరిని గుంటూరులోని వైద్యశాలకు తరలించారు.

ధర్మకర్తల మండలి సభ్యుల పదవీ స్వీకారం

చిలకలూరిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. మండలి చైర్మన్‌గా గుంటు కోటేశ్వరరావు (బొప్పూడి), ధర్మకర్తలుగా పరుచూరి వెంకటేశ్వర్లు, పరుచూరి అనిల్ కుమార్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. వారితో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణరెడ్డి పదవీ ప్రమాణం చేయించారు.

చెంచుల నివాసాల్లో వసతుల కల్పనకు
అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలి

కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశం

నరసరావు పేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పీఎం జన్ మన్ పథకం ద్వారా చెంచుల నివాసాల్లో మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు అటవీ శాఖ నుంచి అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో పీఎం జన్‌మన్ పథకంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అటవీ ప్రాంతాల్లో తాగునీటి పైప్ లైన్లు, మొబైల్ టవర్లు వంటి నిర్మాణాల కోసం అనుమతులు పొందే విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఇప్పటికే మంజూరైన 763 ఇళ్ల నిర్మాణాలను మార్చి నాటికి పూర్తిచేసి తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు. 15రోజుల్లోగా చెంచుల నివాసాల్లో సర్వే చేసి ఇళ్లు లేని కుటుంబాలు, తాగు నీటి సరఫరా పరిస్థితిపై నివేదికలు సమర్పించాలన్నారు. పీఎం జన్‌మన్‌కు కొనసాగింపుగా అమలు చేయనున్న డీఏ జువా (ధర్తీ అబా జన్ బాగిదారీ అభియాన్) పథకంలో భాగంగా గిరిజన నివాస ప్రాంతాల్లో 25రకాల వసతుల కల్పనకోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు అన్ని శాఖలతో కమిటీ నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ కృతికా శుక్లా, అటవీ శాఖ అధికారి కృష్ణప్రియ తదితరులు

సమావేశంలో జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు


నూజెండ్ల: రవ్వవరంలో భక్తులు వెలిగించిన కార్తీక దీపాలు


బొల్లాపల్లి: వెల్లటూరు వేణుగోపాల స్వామి దేవాలయంలో బారులు తీరిన భక్తులు

నరసరావుపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివాలయాల్లో కార్తికమాస వేడుకలు వైభంగా జరుగుతున్నాయి. కార్తిక పౌర్ణమి పురష్కరించుకొని బుధవారం శివునికి రుద్రాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారు జామునే ఆలయాలకు తరలి వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల ప్రాంగణాల్లో పెద్ద ఎత్తున కార్తిక దీపారాధనలు చేశారు. శ్రీ గంగా పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. బరంపేటలోని వాయుమల్లేశ్వర స్వామి ఆలయం, శృంగేరి శంకర మఠంలో చంద్రమౌళీశ్వర స్వామికి, పల్నాడు రోడ్డు బాలయ్య నగర్‌లోని కళ్యాణ సుందరేశ్వర స్వామికి, లింగంగుంట్ల శివాలయం, అభిషేకాలు జరిగాయి. పల్నాడు రోడ్డులోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పట్టణంలోని మహాశివుని విగ్రహం వద్ద భక్తులు దీపారాధనలు చేశారు.

వైభవంగా జ్వాలా తోరణం

కార్తిక పౌర్ణమి సందర్భంగా రాత్రి భీమలింగేశ్వర స్వామి దేవాలయం, కళ్యాణ సుందరేశ్వరస్వామి ఆలయం, వివిద శివాలయాల్లో జ్వాలా తోరణం ఘనంగా నిర్వహించారు.

● నరసరావుపేట రూరల్: కార్తిక మాసం పౌర్ణమి సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. నరసరావుపేట మండలంలోని లింగంగుంట్ల ఎన్ఎస్పీ కాలువ వద్ద శివాలయంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి కార్తికదీపం వెలిగించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు లింగంగుంట్ల శివాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు.

● రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో కార్తిక పౌర్ణమి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. రొంపిచర్లలోని శంకరస్వామి, విప్పర్లలోని వల్లభేశ్వర స్వామి, వడ్లమూడివారిపాలెంలోని నీలకంఠేశ్వర స్వామి, గోగులపాడులోని చంద్రమౌళేశ్వర స్వామి, కొనకంచివారిపాలెంలోని వీరభద్రేశ్వర స్వామి, మాచవరం, పరగటిచర్ల గ్రామాల్లో రామలింగేశ్వర స్వామి ఆలయాలతో పాటు వెంకటేశ్వర స్వామి ఆలయాలు, వివిధ ఆలయాల్లో దీపారాధన కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు. శంకర స్వామికి అభిషేకాలను నిర్వహించారు. పార్వతి దేవి అమ్మవార్లకు కుంకుమ పూజలు జరిగాయి. ఆలయాల్లో జ్వాలా తోరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. రొంపిచర్లలోని పడమటిపాలెంలోని కోదండ రామస్వామి ఆలయంలో ఏకాహం, భక్తులు దీపాలను వెలిగించారు. వాసవి, బ్రహ్మంగారి దేవస్థానం, శంకర స్వామి ఆలయాల్లో దీపాలంకరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

● నరసరావుపేట అర్బన్: నరసరావుపేట పట్టణంలోని మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కామేశ్వర స్వామి, వెంకటేశ్వర స్వామిలకు అభిషేకాలను అర్చకులు చతుర్వేదుల భ్రమర కుమార్ శర్మ బుధవారం నిర్వహించారు.

● వినుకొండ: కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో రావటంతో ఆలయాల్లో ఒత్తులు వెలిగించే చోటు లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వినుకొండ పట్టణంలోని బోసుబొమ్మసెంటర్‌లోని ప్రసన్నరామలింగేశ్వరస్వామి, కపటేశ్వరస్వామి, మంజునాథ ఆలయం, ఎన్ఎస్పీలోని లలితాంబిక, శ్రీనివాసనగర్ లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

● బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు, పేరూరుపాడు, బొల్లాపల్లి, రేమిడిచర్లలో కార్తిక పౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

● నాదెండ్ల: మండల కేంద్రమైన నాదెండ్లలోని గంగా పార్వతి సమేత మూల స్థానేశ్వరస్వామి ఆలయంలో బుధవారం అఖండ దీపారాధన, జ్వాలా తోరణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమాన్ని ధర్మకర్త విజయ సారథి, ఈవో వెంకటేశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

● నూజెండ్ల: మండలంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా రవ్వవరం రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివలింగం ఆకారంలో దీపాలను వెలిగించారు.

● శావల్యాపురం: కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని కారుమంచి, మతుకుమల్లి, శావల్యాపురం, గంటవారిపాలెం, వేల్పూరు తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. పోట్లూరు పంచాయతీ పరిధిలోని అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్దనున్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ, మావురాల ఎల్లమ్మతల్లి దేవాలయంలో ధర్మకర్త గోనుగుంట్ల ఏడుకొండలు ఆధ్వర్యంలో అమ్మవారిని కార్తికదీపాలతో అలంకరించారు. కారుమంచి శివాలయంలో భక్తులు శివలింగానికి పాలాభిషేకాలు నిర్వహించారు.

● ఈపూరు: కార్తిక పౌర్ణమి సందర్భంగా మండలంలో బుధవారం కొండ్రముట్ల, కొచ్చెర్ల, ఈపూరు, ముప్పాళ్ళ, అగ్నిగుండాల, సంజీవకొండ ఆలయాలలో భక్తులు అభిషేకాలు,అర్చనలు జరిపించారు.

● చిలకలూరిపేట: కార్తిక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని కళామందిర్ సెంటర్, చౌత్రా సెంటర్లలో ఉన్న శివాలయాలలో భక్తులు పూజలు నిర్వహించారు. చౌత్రా సెంటర్ల లో ఉన్న గంగా పార్వతీ సమేత ఉమా మహేశ్వర స్వామి వారి మాడ వీధులలో స్వామివారి పల్లకి సేవ, జ్వాలాతోరణం నిర్వహించారు.


రొంపిచర్ల బాల త్రిపుర సుందరీ దేవి ఆలయంలో దీపారాధనలు చేస్తున్న భక్తులు


భీమలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన జ్వాలా తోరణం


లింగంగుంట్ల ఎన్ఎస్పీ కాలువ వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

చెకుముకి ప్రతిభ పరీక్షల్లో తిమ్మాపురం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ


చెకుముకి పోటీలలో ప్రథమస్థానం సాధించిన తిమ్మాపురం విద్యార్థులకు మెమొంటో అందజేస్తున్న ఉపాధ్యాయులు

యడ్లపాడు, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు కార్తీక్, లావణ్య లక్ష్మి, పి.నాగవైష్ణవిసాయిలు అత్యుత్తమ ప్రతిభ కనబరచి మొదటి స్థానంలో నిలిచారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థి క్రాంతికుమార్ మండల స్థాయిలో మొదటి స్థానాన్ని, నియోజకవర్గ స్థాయి పోటీలలో తృతీయస్థానాన్ని సాధించాడు. ఆయా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను హెచ్ఎం ఏవీ నాయుడు, ఉపాధ్యాయులు ఎలీషా, ఎం రాజేశ్వరి, గ్రామపెద్దలు అభినందించారు.

నరసరావుపేట డ్రెయిన్లలో పూడికతీత

● పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇటీవల తుపాను ప్రభావంతో నరసరావుపేట పట్టణంలోని మేజర్ డ్రెయిన్లు చెత్తతో నిండి, నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. దీంతో సమస్యను పరిష్కరించేందుకు బుధవారం మున్సిపల్ అధికారులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో 10కి పైగా డ్రెయిన్లు శుభ్రం చేసినట్లు అధికారులు చెప్పారు. పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వయంగా పర్యవేక్షించారు. పట్టణంలోని కీలక ప్రాంతాలైన సత్తెనపల్లి రోడ్డులోని ప్రధాన డ్రెయిన్, పల్నాడు బస్టాండ్ వద్ద డ్రెయిన్‌లను పరిశీలించి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మున్సిపాలిటీ సిబ్బందిని ప్రశంసించారు.


పట్టణంలో ప్రధాన డ్రెయిన్లలో చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, అధికారులు

రుద్రాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నరసరావుపేట రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని రావిరెడ్డిపేటలో అయ్యప్పస్వామికి ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం బుధవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఈ పడిపూజ మహోత్సవంలో పాల్గొన్నారు. రామిరెడ్డిపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రావెళ్ల నాగేశ్వరరావు, కొనికినేని అంజనేయులు, బెల్లం తిరుమల కృష్ణ, తలపనేని సీతారామయ్య, అడుసుమల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం నిర్వహించారు.


ఉన్నతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● జీవనోపాధుల డీపీఎం డేవిడ్

శావల్యాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళలు ఉన్నతి పథకంను సద్వినియోగం చేసుకోవాలని జీవనోపాధుల డీపీఎం డేవిడ్ అన్నారు. శావల్యాపురం మండల సమాఖ్య కార్యాలయంలో ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలతో బుధవారం డీపీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ జీవనోపాధి మెరుగుపరిచే లక్ష్యంతో డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తోందన్నారు. చిన్నతరహా దుకాణాలు, ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెల పెంపకంవంటి జీవనోపాధుల యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.1లక్ష చొప్పున వడ్డీలేని రుణాలను అందజేస్తోందన్నారు. డిసెంబరు నెలాఖరుకు అర్హులకు రుణాలు అందించాలన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు గోనుగుంట్ల భారతి, బ్యాంక్ లింకేజీ డీపీఎం శ్రీనివాసరావు, ఉన్నతి ఏపీఎం వాసుబాబు, ఏపీఎంలు రామారావు, సోలయ్య, ఇందిరాదేవి, అకౌంటెంట్ వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్‌కు రెండు పురస్కారాలు

వినుకొండ టౌన్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారులు డా.వజ్రగిరి జెస్టిస్ ఒకే రోజు రెండు పురస్కారాలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ ఆర్ట్ అసోసియేషన్ గిల్డ్ ఆధ్వర్యంలో విజయవాడ బాలోత్సవ భవన్ ఇటీవల జరిగిన మన సంస్కృతి చిత్రకళా ప్రదర్శన, స్మృతి పురస్కారాలలో భాగంగా ఖండవల్లి శేషగిరిరావు స్మృతి పురస్కారాన్ని జెస్టిస్ అందుకున్నారు. తాను గీసిన నాట్యమయూరి చిత్రానికి ప్రత్యేక పురస్కారాన్ని మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, ఆర్ట్ గిల్డ్ అధ్యక్షుడు బీఏ రెడ్డి, రాష్ట్ర సంస్కృత, తెలుగు అకాడమీ అధ్యక్షుడు శరశ్చంద్ర, రాష్ట్ర క్రియేటివిటీ ఆర్ట్ అకాడమీ అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని, సుభాష్‌బాబు, డ్రీమ్ రమేష్ తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. కళాకారుడిగా వినుకొండకు ఎంతో ఖ్యాతిని తీసుకుని వస్తున్న వజ్రగిరి జెస్టిస్‌ను వినుకొండకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, కవులు రచయితలు, కళాకారులు, టీచర్స్, పాస్టర్స్, వివిధ కళా సంఘాల నాయకులు అభినందించారు, మరెన్నో అవార్డులు అందుకోవాలని అభిలాష వ్యక్తం చేశారు.



అవార్డు అందుకుంటున్న వజ్రగిరి జెస్టిస్, పురస్కారానికి ఎంపికైన వజ్రగిరి జెస్టిస్ చిత్రం


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి బి.రవి

మాతృ మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు

● జిల్లా వైద్యాధికారి బి.రవి

నరసరావుపేట రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో మాతృమరణాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వైద్యాధికారి బి.రవి తెలిపారు. జిల్లా వైద్యాదికారి కార్యాలయంలో బుధవారం జిల్లా వైద్యాధికారి మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి బి.రవి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మాతృ మరణాల నివారణకు చేపడుతున్న ముందస్తు చర్యలను వివరించారు. మాతృమరణాల నివారణ కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. మాతృమరణాల నివారణకు హిమోగ్లోబిన్‌పరీక్షలు చేసి రక్తహీనత నివారించవచ్చని రక్తపోటును క్రమం తప్పకుండా రికార్డు చేయాలని, రక్తపోటు నివారణకు చేపట్టాల్సిన చర్యలపై వివరించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రసన్న, సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మావతి, డాక్టర్ హనుమకుమార్, డాక్టర్ మాదవీలత, డాక్టర్ నీలకంఠేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


కోటప్ప కొండలో గిరిప్రదక్షిణ చేస్తున్న వైసీపీ జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు

రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

● వైసీపీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

కోటప్పకొండ (నరసరావుపేట రూరల్) నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను తాకిడికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వైసీపీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా గెలుపొందాలి కోటప్పకొండ గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తిక పౌర్ణమి నాడు కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు కార్యకర్తలు అందరితో కలిసి దాదాపు 8 కిలోమీటర్లు ఉన్న ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి పూర్తిచేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను మొంథా తుపాను నష్టం నుంచి రైతులు గట్టెక్కాలని, రైతులకు గిట్టుబాటు ధర రావాలని స్వామి వారిని ప్రార్థించానన్నారు. మొంథా తుపాను వల్ల రాష్ట్రంలో సుమారు 15 జిల్లాల్లో, 15లక్షల ఎకరాల పంట భూమిని దెబ్బతిన్నదని, రైతుల పక్షాన నిలబడి, రైతులకు పంట నష్టపరిహారం ఇప్పించాలని భగవంతుని కోరానన్నాను.

భక్తులకు గిరిప్రదక్షిణ సేవాసమితి అల్పాహారం పంపిణీ

కోటప్పకొండ (నరసరావుపేట రూరల్), నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయానికి కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు గిరి ప్రదక్షిణ సేవాసమితి ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల నుంచి కోటప్పకొండకు భక్తులు భారీగా తరలివచ్చారు. గిరిప్రదక్షిణ చేసేందుకు భక్తులు తెల్లవారుజామునే బారులు తీరారు.

అన్నవరప్పాడు మేజర్‌కు గండి

నిలిచిన సాగు నీరు

వేల్పూరు (శావల్యాపురం) నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలోని అన్నవరప్పాడు మేజర్ కాలువకు ఈటీ వద్ద మంగళవారం రాత్రి గండిపడింది. సాగునీరు పక్కనున్న మెట్ట పొలాల్లోకి ప్రవహిస్తుండడంతో వేల్పూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గుత్తా సీతారామయ్య విషయాన్ని ఎన్నెస్పీ అధికారులకు తెలియజేయడంతో వారు మేజర్ కాలువకు సాగునీటిని నిలిపివేశారు. గతేడాది ఈటీ వద్ద కాలువ గోడకు రంధ్రంపడి కాలువలో సాగునీరు తక్కువ ప్రవహించడంతో తూములుమార్చి రంధ్రానికి మట్టిగోతాలు అడ్డుపెట్టి తాత్కాలికంగా మరమ్మతులు చేశామని కానీ కాలువలో నీటిప్రవాహానికి ఇటీవల మట్టిగోతాలు కొట్టుకు పోవడంతో మరలా గండి పడిందని సాగునీటిసంఘం అధ్యక్షుడు సీతారామయ్య తెలిపారు. గండిపడ్డ ప్రదేశాన్ని ఎన్నెస్పీ డీఈఈ విజయలక్ష్మి, జేఈఈ లక్ష్మీనారాయణ బుధవారం పరిశీలించారు. గతేడాది గోడకు రంధ్రం పడ్డప్పుడే పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసినట్లయితే సీజన్‌లో ఇబ్బంది లేకుండేదని రైతులు అనడంతో ఎవరినడిగి తాత్కాలిక మరమ్మతులు చేశారంటూ డీఈ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జేఈఈ, లస్కర్‌లే దగ్గరుండి మరమ్మతులు చేస్తే మీకు తెలియకపోవడమేంటని రైతులు డీఈని ప్రశ్నించారు. దాంతో ఎన్నెస్పీ అధికారులకు, రైతులకు మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగింది. ఎన్నెస్పీ అధికారులు గండిపై రైతులకు సమాచారం ఇవ్వకుండానే వెళ్ళిపోయారు. గండిపూడ్చి సాగునీరు పునరుద్ధరించే వరకు వరిపంటకి నీరందే అవకాశం లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలని రైతులు కోరారు.


వేల్పూరు వద్ద మేజర్‌కు పడిన గండి